ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 13 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 84 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహారాష్ట్రలో వర్ష బీభత్సం..

వర్షాల ప్రభావంతో 14 మంది మృతి



## టెట్ రిజల్ట్స్ ను విడుదల చేసిన రేవంత్ ..




హైదరాబాద్, జూన్ 12 (అక్షరం న్యూస్) అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఆయన ఈ ఫలితాలను ప్రకటించారు. మొత్తం 2,86,381 మంది అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరుకాగా, 57,725 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. పేపర్-2కు 1,50,491 మంది హాజరయ్యారని, వారిలో 51,443 అభ్యర్థులు అర్హత సాధించారని అధికారులు వివరించారు. పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో 34.18 శాతం మంది అర్హత సాధించారని అధికారులు పేర్కొన్నారు. 2023తో పోలిస్తే పేపర్-1లో 30.24 శాతం పేపర్-2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగిందన్నారు. కాగా, ఫలితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు.

లైఫ్ టైమ్ అర్హత..

టెట్ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్?-1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి అయిదు తరగతులకు బోధించే ఎస్జీటీ పోస్టులకు, పేపర్-2కు అర్హత సాధించిన అభ్యర్థులు ఆరు నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. మరోవైపు టెట్ దరఖాస్తుల సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా పరీక్ష అర్జీ ఫీజు తగ్గింపుపై నిర్ణయాన్ని ఎన్నికల కమిషన్ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో అర్జీదారులకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెట్-2024లో అర్హత సాధించని వారికి వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు కల్పించింది. అదేవిధంగా ఇప్పుడు అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డీఎస్సీకి అప్లై చేసుకునే అవకాశాన్ని తెలంగాణ సర్కార్ ఇచ్చింది. డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

కొత్తవారికీ డీఎస్సీ రాసే చాన్స్..

ఇక బుధవారం విడుదల చేసిన టెట్ ఫలితాల్లో కొత్తగా ఉత్తీర్ణులైన వారికి డీఎస్సీ రాసే అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే డీఎస్సీ దరఖాస్తు




## ఏపీలో చంద్రోదయం

కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

సిఎంగా చంద్రబాబు ప్రమాణం

పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం

ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

హాజరైన ప్రధాని మోదీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు

కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు



## సామాన్యుడికి దూరంగా ఉల్లి ధరలు

**రిటైల్ మార్కెట్‌లో కిలో 50 రూపాయలు**

**ఆందోళనలో సామాన్య ప్రజలు**

హైదరాబాద్, జూన్ 12 (అక్షరం న్యూస్) దేశంలో నిత్యవాసర ధరల పెరుగుదల అనూహ్యంగా ఉంది. ఉప్పులు పప్పుల ధరలు అమాంతంగా పెరిగాయి. ఎన్నికల కాలంలో పట్టించుకునే వారు లేకపోవడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇందులో నిత్యం వాడే ఉల్లికూడా చేరింది. ఎన్నికల ముందు వరకు అదుపులో ఉన్న ఉల్లిగడ్డల ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. వర్షాకాలం ముందే వీటికి డిమాండ్ పెరిగినట్టు పేర్కొంటు న్నారు. రిటైల్ మార్కెట్లో ఇప్పుడు





## పేదలు, వయానడ్ ప్రజలు..

# వీరే నా దేవుళ్లు

ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదు

ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

వయనాడ్,జూన్12: 2024 లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి గెలిపించినందుకు కేరళ ఓటర్లకు ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కృతజ్ఞతలు చెప్పారు. కేరళలోని మలప్పురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే కాకుండా ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో అతను వయనాడ్ లేదా రాయ్‌బరేలిలో ఒక స్థానాన్ని



## కువైట్‌లో ఘోర అగ్నిప్రమాదం

## 40మంది భారతీయులు దుర్మరణం

న్యూఢిల్లీ,జూన్12: అరబ్ దేశం కువైట్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో మంటలు చెలరేగి 41 మంది మృతిచెందారు. వీరిలో 40 మంది భారతీయులే కావడం మరింత విషాదకరం. జీవనోపాధి కోసం సొంతవాళ్లకు దూరంగా వచ్చి ఓ కంపెనీలో పనిచేస్తున్న వీరంతా ఇలా దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ మంగాఫ్ నగరంలోని ఓ ఆరు అంతస్తుల భవనంలో బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రమాద సమయంలో భవనంలో 160 మంది ఉన్నారు. వీరంతా ఒకే కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిపింది. తొలుత కిచన్‌లో ప్రారంభమైన మంటలు





## ఆర్టీసీ బస్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి

మహాలక్ష్మీ పథకంపై ఆరా



# ఏపీలో చంద్రోదయం

విజయవాడ,జూన్12: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం
ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు.

మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించు కున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు
పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మందిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు. కార్యక్రమం ముగిసేంతవరకు

## పేదలు, వయనాడ్ ప్రజలు..

# వీరే నా దేవుళ్లు

వదులుకోవాల్సి ఉంటుంది. అయితే ఆ విషయంపై రాహుల్ గాంధీ స్పందించారు. తన డైలమాలో ఉన్నానని.. వయనాడ్, రాయ్ బరేలిలో ఏ నియోజకవర్గాన్ని వదులుకోవాలో తనకు తప్ప అందరికీ తెలుసని అన్నారు. తను తీసుకునే నిర్ణయంతో రెండు నియోజకవర్గాల ప్రజలు సంతోషంగా ఉండటమే తనకు కావాలని తెలిపారు. ఇక ప్రధాని మోదీపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అగ్రనేత. తాను దురదృష్టవశాత్తు మోదీలా కాకుండా మనిషిని అని.. ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదని అన్నారు. తనకు దేశంలోని పేదలు, వయనాడ్ ప్రజలు దేవుళ్లని తెలిపారు. అందుకే తాను వయనాడ్ ప్రజలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇక అయోధ్య, ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ఓటమి గురించి రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఆత్మను, ప్రజల ఆలోచనలపై దాడి చేయడం వల్లే బీజేపీ ఓటమి పాలయ్యిందని అన్నారు. మన రాజ్యాంగంలో భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్ అంటారన్నారు రాహుల్. రాష్ట్రాలు, భాషలు, చరిత్ర, సంస్కృతి, మతం, సంప్రదాయాల కలయిక భారతదేశం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాగా ఇటీవలి ముగిసిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేసి తన సమీప సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాపై 3 లక్షల 64 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధా వయనాడ్ నుంచి పోటీ చేసి 4.3 లక్షల రికార్డు స్థాయి మెజార్టీతో విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మెజారిటీపై గాంధీ మాట్లాడారు. కేంద్రంలో ఏర్పడుతున్న ప్రభుత్వం వికలాంగ ప్రభుత్వం అని, ప్రతిపక్షాలు బీజేపీని చావుదెబ్బ కొట్టాయని అన్నారు. ప్రధాని మోదీ తన వైఖరి మార్చుకోవాల్సి ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రతిపక్షాలుగా తాము ప్రజల బాగు కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు.

# ఆర్టీసీ బస్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి

మ్మం : ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్ మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రయాణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మహాలక్ష్మి పథకం అమలవుతున్న వివరాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం చాలా బాగుంది, ఆర్థికంగా వెసులుబాటు అవుతుందని డిప్యూటీ సీఎం భట్టితో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీచేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను అడిగి తెలుసుకున్నారు.
బస్సులో ప్రయాణిస్తున్న నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మ ల తో ముచ్చటిస్తూ కరెంటు మంచిగా వస్తుందా ? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది ? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు ? అని ప్రశ్నించారు.. దీంతొ వారు బడి గుడి పెళ్లి పేరంటాలకు ఉచిత బస్సులు వెళ్లడం వల్ల ఆర్థికంగా కొంత వెసులు బాటు అవుతుందని పేర్కొన్నారు.

పల్లె వెలుగు బస్సులో మహాలక్ష్మి లతో కలిసి ప్రయాణించడం చాలా సంతోషంగా ఉందనీ భట్టి అన్నారు. ఫ్రీ పథకం వల్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు అని హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతుందని, కొత్తగా 300లకు పైగా బస్సులు కొనుగోలు చేశామని చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నట్లు అంగీకరించారు.
స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామనీ భట్టి పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తమ ప్రభుత్వ పనితీరు ఉంటుందనీ తెలిపారు.
తొలుత ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లేటువంటి ఆర్టీసీ బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్,జిల్లా కలెక్టర్ గౌతం, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న , డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# కువైట్‌లో ఘోర అగ్నిప్రమాదం

క్షణాల్లోనే భవనమంతా వ్యాపించినట్లు అధికారులు వెల్లడించారు.
ఈ ఘటనలో 35 మంది మంటల్లో కాలి సజీవదహనమవ్వగా.. మరో ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 40 మంది భారతీయులేనని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ప్రమాదంలో మరో 50 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 30 మంది భారతీయులే. ఘటన జరిగిన భవనం కువైట్‌లోని అతిపెద్ద నిర్మాణ సంస్థకు చెందినదిగా తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలోని చాలా మంది నిద్రలో ఉన్నారు. దీంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉన్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. కువైట్ అగ్ని ప్రమాద ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 40 మందికి పైగా మరణించారని, మరో 50 మందికి పైగా బాధితులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరినట్లు తెలిసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే కువైట్‌లోని భారతీయ రాయబారి ఘటనా స్థలాన్ని సందర్శించారని.. బాధితులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రమాదంపై కువైట్ అధికారుల నుంచి మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు.

ఈ ఘటనపై ప్రషధాని మోడీ ఆరా తీసారు. బాధితులకు సాయంపై అధికారులతో చర్చించారు. తెల్లవారుజామున కార్మికులు నివాసం ఉంటున్న భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున వ్యాపించాయి. భవనంలో మంటలు వేగంగా వ్యాపించడంతో చాలా మంది లోపల చిక్కుకున్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు కేరళీయులు మరణించినట్లు నివేదికలు వెల్లడించాయి. దట్టమైన పొగతో ఊపిరాడక చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 40మందికి పైగా స్పృహ తప్పి పడిపోయారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను అందుపు చేశారు. భవనంలో చిక్కుకున్న వారిని రక్షించి బయటకు తీసుకొచ్చారు. తీవ్రంగా గాయపడినవారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు' అని సీనియర్ పోలీసు కమాండర్ తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా 43 మంది ఆసుపత్రి పాలయ్యారని, వారిలో నలుగురు మరణించారని కువైట్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పోలీసులు చెప్పిన 35 మరణాలకు అదనంగా నలుగురి మరణాలు ఉన్నాయా? అనేది స్పష్టంగా తెలియలేదు. మంటలను అదుపు చేశామని, ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు.

## హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ప్రణాళికకు ఆమోదం

### ఆమోదం తెలిపిన ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి

న్యూఢిల్లీ,జూన్12: హమాస్, ఇజ్రాయెల్ మధ్య గత 8 నెలలుగా భీకర యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పోరుకు ముగింపు పలకాలన్న ఉద్దేశంతో తెరపైకి తీసుకొచ్చిన కాల్పుల విరమణ ప్రణాళికకు ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి సోమవారం ఆమోదం తెలిపింది. అమెరికా ప్రతిపాదించినటువంటి ఈ తీర్మానానికి మండలిలోని 15 సభ్య దేశాల్లో 14 దేశాలు ఆమోదం తెలిపాయి. రష్యా మాత్రం ఓటింగ్ కు గైర్హాజరైంది. మూడు దశలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ లు తక్షణం అమలు చేయాలని ఈ తీర్మానం కోరింది. ఈ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ గత నెలలో ప్రకటించారు. కాల్పుల విరమణకు, యుద్ధానంతరం గాజా పాలనకు సంబంధించిన ప్రణాళికలకు మద్దతు కూడగట్టేందుకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశం అయ్యారు. కాల్పుల విరమణ ప్రతిపాదన రావాల్సి ఉందని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం ఉందని అమెరికా చెబుతున్నది. అయితే, అందులోని పలు అంశాలను నెతన్యాహు బహిరంగంగానే వ్యతిరేకించారు. హమాస్ ను అంతమొందించడానికే తాము ఇప్పటికే కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. సంధి ప్రయత్నాలపై హమాస్ నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందనైతే రాలేదు. భద్రతా మండలి తాజా తీర్మానాన్ని ఆ ముఠా స్వాగతించింది. కాల్పుల విరమణ అమలవుతుందన్న భరోసా తమకు ఉండాలంటూ స్పష్టం చేసింది. కొన్ని అంశాలపై స్పష్టత కావాలని, ఈ పోరుకు శాశ్వత ముగింపు పలకాలని తెలిపింది. అమెరికా %-% ఇజ్రాయెలీ గూఢచర్య నెట్ వర్క్ ను తాము భగ్నం చేసినట్లు యెమెన్ లో హూతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. అయితే, కొద్దిరోజుల కిందట ఐక్య రాజ్య సమితి సిబ్బంది, దాతృత్వ సంస్థల సిబ్బందిని అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దక్షిణ గాజాలోని రఫాలో జరిగినటువంటి ఒక పేలుడులో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతిచెందారు. 2006లో ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షాలిత్ అపహరణలో కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది ఓ భవనంలో ఉన్నాడంటూ సమాచారం అందడంతో ఆ భవనాన్ని పేల్చివేసేందుకు నెతన్యాహు సేన సిద్ధమైంది. అయితే, వారి వద్ద ఉన్నటువంటి పేలుడు పదార్థాలు ముందుగానే పేలడంతో నలుగురు సైనికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.



## మోడీ కేబినేట్‌లో వారసులు..ధనవంతులు

### క్రిమినల్ కేసులు ఉన్నవారికి సైతం చోటు

న్యూఢిల్లీ,జూన్ 12: కాంగ్రెస్‌ది వారసత్వ పార్టీ అంలూ విమర్శించిన ప్రధాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గట్టి కౌటర్ ఇచ్చారు. మోడీ మంత్రివర్గం అంతా పరివార్ మండల్ అంటూ విమర్శలు చేశారు. అందులో ఉన్నవారంతా వారసులేనని అన్నారు. ఈ క్రమంలో ఆయన పలువురి పేర్లను కూడా ప్రకటించారు. ఇదిలావుంటే ప్రధాని మోడీ కొత్త మంత్రివర్గంలోని 71 మంది మంత్రుల్లో 70 మంది కోటీశ్వరులే ఉన్నట్లు తేలింది. 71 మంది మంత్రుల సగటు ఆస్తులు రూ.107.94 కోట్లు. ఆరుగురు మంత్రులకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు తమ ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల వాచ్ డాగ్ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) వెల్లడించింది. కొత్త మంత్రివర్గంలో బిజెపి నుండి 61 మంది, ఎన్‌డిఎ మిత్రపక్షాల నుండి 11 మంది ఉన్నారు. 72 మంది మంత్రుల్లో 43 మంది మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఎంపిలుగా ఎన్నికయ్యారు. 39 మంది గతంలో కేంద్ర మంత్రులుగా పనిచేశారు. మోడీ మంత్రివర్గంలో అత్యంత ధనిక మంత్రిగా, టిడిపి నుంచి లోక్‌సభకు ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆయనను గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖకు సహాయ మంత్రిగా నియమించారు. ఆ తరువాత స్థానంలో జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు. ఆయన కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా ఉన్నారు. మూడో స్థానంలో ఉన్న హెచ్‌డి కుమారస్వామి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రిగా నియమితులయ్యారు. అశ్విని వైష్ణవ్ రైల్వే, ఐ అండ్ బి, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రిగా ఉన్నారు. ఐదో స్థానంలో ఉన్న పియుష్ గోయల్ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందు దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ మంత్రుల ఆస్తులను ఎడిఆర్ లెక్కించింది. 71 మంది కేంద్ర మంత్రుల్లో 47 మంది కొత్తవారు కాగా, వారి వయస్సు 51-71 మధ్య ఉంది. 11 మంది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించగా, 57 మంది గ్రాడ్యుయేట్, ఆపైన చదివారు. ÷లింద్ర మంత్రివర్గంలో 28 (39 శాతం) మంది మంత్రులు తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. వారు హత్యాయత్నాలు, కిడ్నాప్, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని తమ అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. వీరిలో 19 మంది మంత్రులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని ఎడిఆర్ విశ్లేషించింది. తమపై హత్యాయత్నం కేసులు ఉన్నట్లు ప్రకటించిన మంత్రుల్లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన శంతను ఠాకూర్, సుకాంత మజుందార్ ఉన్నారు. మొత్తంగా వారసులు, దనవంతులు, క్రిమినల్ బ్యాక్ గ్రౌంట్ ఉన్నవారు కూడా అధికంగానే ఉన్నారు.



## మహారాష్ట్రలో వర్ష బీభత్సం..

మరత్వాడా,జూన్12(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలోని మరత్వాడా ప్రాంతంలో వర్షం బీభత్సం సృష్టించింది. జూన్ 1 నుంచి ప్రారంభమైన వర్షాల ప్రభావంతో.. ఇప్పటి వరకు 14 మంది చనిపోయారు. ఇందులో పిడుగుపాటు కారణంగా 11 మంది మృతి చెందారు. డివిజనల్ కమిషనర్ కార్యాలయం రూపొందించిన ప్రాథమిక సర్వే నివేదిక ప్రకారం.. గత రెండు రోజుల్లో పర్భానీ, హింగోలి జిల్లాల్లో నాలుగు మరణాలు నమోదయ్యాయి. జూన్ 1 నుంచి మరత్వాడాలోని ఏడు జిల్లాల్లో వర్షాల కారణంగా 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో నాలుగు మరణాలు గత రెండు రోజుల్లోనే సంభవించాయి. నలుగురు బాధితుల్లో ఇద్దరు 14 ఏళ్ల బాలుడు, 40 ఏళ్ల మహిళ ఉన్నారు. వరద నీటిలో కొట్టుకుపోయి ఇద్దరు మృతి చెందగా, ఆవుల కొట్టం కూలి ఒకరు మృతి చెందారు. మరాఠ్వాడాలోని మొత్తం ఎనిమిది జిల్లాల్లో ఏడింటిలో ఈ మరణాలు సంభవించాయి. సర్వే నివేదిక ప్రకారం, లాతూర్ జిల్లాలో అత్యధికంగా నాలుగు మరణాలు సంభవించగా, పర్భానీ మరియు నాందేడ్ ఒక్కొక్కటి మూడు మరణాలు నమోదయ్యాయి. మరో నాలుగు జిల్లాలు.. జల్నా, హింగోలి, బీడ్ మరియు ధరాశివ్ ఒక్కొక్కరు మరణించారు. జూన్ 1 నుంచి మరాఠ్వాడాలోని మొత్తం ఎనిమిది జిల్లాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా మనుషులే కాకుండా 251 జంతువులు కూడా ప్రాణాలు కోల్పోయాయి. గత రెండు రోజుల్లో 99 జంతువులు చనిపోయాయి. భారీ వర్షాల కారణంగా జూన్ 12న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్, ఆరెంజ్ అలర్ట్‌లను వాతావరణ శాఖ ప్రకటించింది. మరోవైపు.. బీడ్ జిల్లాలో గత రెండు రోజుల నుంచి వర్షం కురుస్తూనే ఉంది. దీంతో.. మజల్‌గావ్ తాలూకాలోని కోతల గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి నదికి వరద పోటెత్తింది. లాతూర్ జిల్లాలోని నెల్వాడ్ గ్రామంలో వ్యవసాయం భూమి, రోడ్లు జలమయమయ్యాయి. గ్రామం నుంచి బయటకు వెళ్లే రహదారిపై నుంచి నీరు ప్రవహించడంతో గ్రామస్తులు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ భూమిలోకి నీరు చేరడంతో మట్టి కొట్టుకుపోయింది. వాగులు పొంగి పొర్లడంతో రహదారులు మూసుకుపోయాయి.

## సామాన్యుడికి దూరంగా ఉల్లి ధరలు

ఉల్లిగడ్డ కిలో 50 రూపాయాలు పలుకుతోంది. మొన్నటి వరకు 25, 30
రూపాయల మధ్య ఉన్న దర అమాంతంగా పెరిగింది. గత రెండు వారాలుగా వీటి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఇటీవల వరకు కేంద్రం తీసుకున్న కొన్ని చర్యల కారణంగా ఉల్లిగడ్డల ధరలు అదుపులో ఉన్నాయి. అయితే వాటిని సడలిస్తుందన్న ఆశతో కొందరు వ్యాపారులు పెద్దయెత్తున స్టాక్‌ను నిలువచేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మహారాష్ట్రలోని నాసిక్ ఉల్లి మార్కెట్‌లో సోమవారం సాధారణ రకం ఉల్లిగడ్డలు కిలో ధర రూ.26 ఉంది. ఇదే ఉల్లిగడ్డల ధర మే 25న రూ.17 ఉంది. అదే నాణ్యమైన ఉల్లి కిలో రూ.30 వరకు అమ్ముతున్నారు. ఇప్పటివరకు ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధిస్తున్న సుంకాలను త్వరలోనే రద్దు చేస్తుందన్న వార్తలతో వ్యాపారులు ఉల్లిని పెద్దయెత్తున నిల్వ ఉంచడంతో డిమాండ్‌కు సప్లయికి మధ్య వ్యత్యాసం పెరిగి ధరలు పెరుగుతున్నాయని కొందరు ఆర్థిక నిపుణులు తెలిపారు. ఉల్లి లేని వంటకం ఉప్పు లేని పప్పుతో సమానం. శాఖాహారమైనా, మాంసాహారమైనా ఉల్లిపాయ లేకుండా వంట పూర్తి కాదు. అలాంటి ఉల్లితో వ్యాపారులు ఏటా చెలగాటమాడుతూనే ఉంటారు. బ్లాక్ మార్కెట్లోకి తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తుంటారు. ప్రస్తుతం మన దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత 15 రోజులుగా ఉల్లి రేట్లు 30శాతం నుంచి 50శాతం వరకు పెరిగాయి. మన మార్కెట్లలోకి క్రమంగా ఉల్లి సరఫరా తగ్గు తోంది. పూర్తిగా వర్షాకాలం రాక ముందే ఉల్లిపాయలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ఉల్లి ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మన దేశంలో ఉల్లికి అతి ప్రధాన మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్‌లోని లాసల్‌గావ్ మండి. ఈ మార్కెట్‌లో ఉల్లి సగటు టోకు ధర గణనీయంగా పెరిగింది. సోమవారం ఇక్కడ హోల్‌సేల్ ధర కిలోకు సగటున 26 రూపాయలు పలికింది. గత నెల 25వ తేదీన ఈ రేటు కిలోకు సగటున 17 రూపాయలు గా మాత్రమే ఉంది. ఇప్పుడు, నాణ్యమైన ఉల్లి ధరలు మహారాష్ట్రలోని చాలా హోల్‌సేల్ మార్కెట్‌లలో కిలోకు 30 రూపాయలు దాటాయి. అయితే ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో ఉల్లి ధరలు 50 రూపాయలుగా ఉంది. గత 15 రోజులుగా ఉల్లి ధరలు పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ - సప్లయ్ మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండడం. ఈ నెల ప్రారంభం నుంచి మార్కెట్లలోకి వస్తున్న ఉల్లి పంట గత సీజన్లలో పండినదేగానీ, కొత్తది కాదు. ఉల్లి రైతులు, వ్యాపారులు పంటను ఇప్పటి వరకు నిల్వ చేసి, ఇప్పుడు మార్కెట్లలోకి తీసుకువస్తున్నారు. 2023-24 రబీ సీజన్‌లో దిగుబడి తగ్గవచ్చని, దీనివల్ల ఉల్లి రేట్లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉల్లి పంటపై ఎగుమతి సుంకాన్ని త్వరలోనే తొలగిస్తుందని రైతులు, వ్యాపారులు ఆశిస్తున్నారు. ఈ అంచనా ఆధారంగా స్టాకిస్టులు ఉల్లిపాయలను భారీగా నిల్వ చేస్తున్నారు. ఎగుమతి సుంకాన్ని తొలగించిన తర్వాత ఉల్లి ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. ప్రస్తుతం, ఉల్లి ఎగుమతిపై 40 శాతం ఎగుమతి సుంకం అమల్లో ఉంది. దీని కారణంగా ఉల్లి ఎగుమతుల్లో వేగం నెమ్మదిగా ఉంది. మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లికి డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉందని వ్యాపారులు అంటున్నారు. కర్నూలులో పంట దగుబడులు తగ్గడం కూడా ఓ కారణంగా
చూడాలి. మొత్తంగా మార్కెట్లో కృత్రిమ కొరతను అడ్డుకుంటే తప్ప ధరలు దిగిరావు.

## మధ్యప్రదేశ్‌లో కలరా కలకలం..


### ఇద్దరు మృతి, 80 మందికి అస్వస్థత

భింద్,జూన్12: మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో కలరా వ్యాప్తి కలకలం రేపుతుంది. ఈ వ్యాధితో ఇద్దరు వృద్ధులు మరణించారు. 80 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారని ఆరోగ్య అధికారి బుధవారం తెలిపారు. జిల్లాలోని ఫూప్ టౌన్‌లోని వార్డు నంబర్ 5, 6, 7లో నీరు కలుషితం కావడంతో ఈ వ్యాధి వ్యాప్తి చెందిందని పేర్కొన్నారు. చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ , భింద్) శర్మ మీడియాతో మాట్లాడుతూ.. "నీటిలో ఇన్ఫెక్షన్ కారణంగా, కలరా వ్యాప్తికి సంబంధించిన కొన్ని కేసులు నమోదయ్యాయి, ఆ తర్వాత కొంతమంది రోగులు జిల్లా ఆసుపత్రిలో చేరారు. వారిలో కొంతమంది స్థానిక కమ్యూనిటీ హెల్త్‌లో చికిత్స పొందారు. ఇప్పటి వరకు మొత్తం 84 మంది రోగులు కోలుకొని ఇంటికి తిరిగి వచ్చారు. కలరాతో ఇద్దరు వృద్ధులు మరణించారు" అని సీఎంహెచ్‌వో తెలిపారు. నగరంలో ప్రస్తుతం తాగునీటి సరఫరాను బంద్ చేసి ఇతర మార్గాల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతంలోని ఇంటిని మొత్తం సర్వే చేసి మందులు, క్లోరిన్ మాత్రలు అందజేశాం.. నీటిని మరిగించిన తర్వాతే తాగాలని ప్రజలకు సూచించినట్లు చెప్పారు. అంతే కాకుండా ఎక్కడైనా నీటి కలుషితాన్ని తొలగించాలని నగర్ పాలికకు చెప్పినట్లు సీఎంహెచ్‌వో పేర్కొన్నారు. కేవలం కలుషిత నీటి కారణంగానే కలరా వ్యాప్తి జరిగిందని, ఒకసారి శాంపిల్‌ను పరీక్షించి చూస్తే అసలు విషయం స్పష్టమవుతుందని సీఎంహెచ్‌వో శర్మ తెలిపారు. మరోవైపు.. అంబులెన్స్‌లు ఏర్పాట్లు చేశామని, వైద్యుల బృందాన్ని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ఓట్ల కోసమే రామమందిరం నిర్మాణం

### బీజేపీని ఓడించి ఆలయ రాజకీయాలను ప్రజలు సరిచేశారు

### శరద్ పవార్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,జూన్12: ఓట్ల కోసమే బీజేపీ ప్రభుత్వం రామమరందిరం నిర్మాణం చేస్తే.. అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలకు ప్రోత్సాహం ఇవ్వమని చెప్పకనే చెప్పారని ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పూణే జిల్లాలోని బారామతిలో శరద్ పవార్ మాట్లాడారు. ఆలయ రాజకీయాలను ఎలా సరిదిద్దగలరో అయోధ్య ప్రజలు చేతల్లో చూపించారని, బీజేపీని ఓడించి ఆలయ రాజకీయాలను సరిచేశారని వ్యాఖ్యానించారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో అయోధ్య ఆలయం ఉండే ఫైజాబాద్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి ఓటమి చెందిన విషయం తెలిసిందే. 2019 ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 240 సీట్లకు పడిపోయిందని పవార్ అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 60 సీట్లు తగ్గాయని, ఇది చాలా తక్కువ మెజార్టీ అని చెప్పారు. ఈ సీట్ల తగ్గుదలలో ఉత్తరప్రదేశ్ కీలక రాష్ట్రంగా మారిందని, ఇక్కడి ప్రజలు విలక్షణమైన తీర్పు ఇచ్చారి పవార్ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తెలివైన వారని, ఆలయం పేరిట ఓట్లు అడుగుతున్నారని గ్రహించి వైఖరి మార్చుకున్నారని తెలిపారు. ఫలితంగా బీజేపీ ఓటమి చెందిందన్నారు.ఓట్లు అడిగేందుకు రామమందిరమే ఎన్నికల అజెండాగా అయోధ్య ఆలయాన్ని ఉపయోగించడాన్ని చూసి తాము భయపడ్డామని పేర్కొన్నారు. కానీ ప్రజలు రాజకీయాలనుచ మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఉహించానన్నారు. అందుకే ప్రజలు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పు ఇచ్చారన్నారు. దీంతో ఫైజాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి లల్లూ సింగ్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దేశంలో ప్రజాస్వామ్యం చెక్కు చెదరకుండా ఉందని, దానిని అంతం చేయడం రాజకీయాలతో సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించాడు.పదేళ్లుగా బీజేపీ అధికారంలో ఉండి నచ్చిన విధంగా మార్పులు చేర్పులు చేశారని, దీంతో ప్రజలు ఆ పార్టీ నాయకులను తిరిగి నేలమీదకు తెచ్చారని పవార్ విమర్శలు చేశారు. అయితే మోదీజీ.. సొంత మెజార్టీ ఎక్కడ అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది సొంతంగా సాధించిన మెజార్టీతో కాదని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధినేత నితీష్ కుమార్ సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. కూటమితో ప్రభుత్వం నడిచే సమయంలో అందరి ఆలోచనలకు అనుగుణంగా పాలన చేపట్టాలన్నారు. అయితే ఇక నుంచి మోదీ సొంత నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉండదని ఎద్దేవా చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి

- పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది
- ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనలు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.12 /అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సాధించిందని, పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పేర్కొన్నారు. జూన్ 12 పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాల, లక్ష్మీదేవిపల్లి మండలం కొత్తూరు ఎంపీపీ పాఠశాల, గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల మరియు చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు పంపిణీ చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12 అంటేనే పాఠశాలలు ప్రారంభం మనందరికీ తెలుసు అని, సుమారు 50 రోజుల సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలకు విద్యార్థులు వచ్చే రోజు చాలా ముఖ్యమైనదని తెలిపారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా సంతోషకరమని, బడిబాట కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ, ఎన్నికల సంఘం కల్పించిన ప్రత్యేక వెసులుబాటుతో మూడు నెలలు ఎంతో కష్టపడి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలన్నిటికీ మరమ్మత్తులు చేపట్టామని తెలిపారు. గత కాలంలో జూన్ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి చొరవతో విద్యా సంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగాయని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక ద్వారా మాత్రమే పాఠశాలలో మొదటి రోజున ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు విజయవంతం చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 63 వేల మంది విద్యార్థులు విద్యార్థులకు కేవలం 20 రోజుల్లోనే తయారీ ప్రక్రియ పూర్తి చేసామని, దీనికోసం అధికారులు రాత్రింబవళ్లు కష్టించారని తెలిపారు. జిల్లాలోని 858 పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టామని. మరమ్మత్తుల కోసం 26 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి పాఠశాల గదులలో రెండు ఫ్యాన్లు రెండు లైట్లు, తాగునీరు, మరియు విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్లు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. కేవలం నెలన్నర వ్యవధిలో 70శాతం పాఠశాలలు పనులు పూర్తి చేశామని, రానున్న 15 రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా పాఠశాలలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు తల్లిదండ్రులు కల్పించే వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో అనుభవం కలిగిన వారని ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో విద్యారంగంలో ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో మరే ఇతర పనులకు వెళ్లరాదని కలెక్టర్ కోరారు. విద్యార్థుల చదువు తల్లిదండ్రుల కు భారం కాకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధనలు ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మండలం గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల నందు బడిబాట కార్యక్రమం గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచికచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, డి ఆర్డి ఓ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీపీలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భారీ బైక్ ర్యాలీ...






**ఖమ్మం/ తల్లాడ జూన్ 12 (అక్షరంన్యూస్)**

జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా అభిమానులు ఖమ్మం నగరంలో పలుచోట్ల తపాసులు పేలుస్తూ కేరింతలతో డాన్స్ లు వేస్తూ డిజె సౌండ్ తో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పగడాల కిషోర్ , అడపాల నాగేందర్ మాధురి పూర్ణచందర్ రావు , గౌర శెట్టి వినోద్ కుమార్ , కావేరి సాయి , మలిశెట్టి సతీష్ , పసుపులేటి శ్రీధర్ , ఇవీఎస్ఎ తదితరులు పాల్గొన్నారు .

# రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలి...

**అవసరమైన ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలు ఏర్పాటు చేయాలి...**
**ఎన్‌హెచ్ఏఐ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం...**

ఖమ్మం /తల్లాడ జూన్ 12 (అక్షరంన్యూస్)

రహదారుల పనుల్లో వేగం పెంచి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం
ఖమ్మం నగరంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులతో ఖమ్మం%-%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్%-%365బిజి) మరియు ఖమ్మం%-%అశ్వారావుపేట రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర, ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర మరియు వేంసూరు నుండి సత్తుపల్లి రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి సూచించారు. అదే విధంగా కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ వారు అనుమతి ఇచ్చారని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.సత్తుపల్లి వేంసూర్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లుకు కూడా అనుమతివ్వాలని సూచించారు. ఈ సమస్యను సైతం త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు.
ఖమ్మం పట్టణంలోకి ప్రవేశించేందుకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు గురించి అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. వీటన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సైట్ పరిస్థితుల ప్రకారం సర్వే చేసి సాంకేతిక నివేదిక అందజేస్తామని



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు వివరణ ఇచ్చారు.ఖమ్మం%-%అశ్వారావుపేట రోడ్డు ఎన్‌హెచ్%-%365బిబి ఏర్పడిన గుంటలను తక్షణమే పూడ్చి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే సమస్యలు పరిష్కారానికి కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## పది రోజుల్లో మళ్లీ వస్తా...

**పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు...**
**నాణ్యత లోపించినా ఊరుకునేది లేదు...**
**మున్నేరు ఆర్సీ వాల్స్ సందర్శనలో అధికారులతో మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/తల్లాడ జూన్ 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యం అయింది.... ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.... ఇందుకోసం ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి
పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడండి....
పది రోజుల్లో మళ్లీ వస్తా.... పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు.... నాణ్యత లోపించినా ఊరుకునేది లేదంటూ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో పేర్కొన్నారు. దానవాయిగూడెంలో మున్నేరు ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో గణేష్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.... యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని సూచించారు. గోళ్లపాడు సైడ్ డ్రైన్ల మాదిరిగా మున్నేరు సైడ్ డ్రైన్ లను నిర్మించాలని ఆదేశించారు. స్టార్టింగ్ పాయింట్ ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రామ్మూర్తి నాయక్, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓణిల వేడుకకు హాజరైన కాంగ్రెస్ నేత పరికపల్లి..



**ఖమ్మం/ వైరా జూన్ 12 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్ సోదరుడు సుధాకర్-రాధిక దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర నాయుడు, పాపగంటి చిన్న బాబు, ఊటుకూరి రంజిత్, కటుకూరి నరసింహ రావు, దేగల కిరణ్, బంటు, అర్జున్, చిలుకూరు వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పుస్తకాలను అందించిన 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.12 /అక్షరం న్యూస్**

ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం సందర్భంగా కూలి లైన్ హైస్కూల్లో ఇంచార్జ్ హెచ్ఎం లాల్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తులను, పుస్తకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా విద్యార్థిని , విద్యార్థుల చేరిక పట్ల బండారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 19 తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని వార్డులలో ఉపాధ్యాయులు మరియు ఏ ఏ పీఎస్ చైర్మన్, కమిటీ సభ్యులు ఇంటింటి తిరిగి బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని కోరారని,ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడనున్నాయని పేర్కొన్నారు. హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం లాల్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను సర్కార్ బడులలో నే చేర్పించాలని కోరారు.ఏఏ.పీ.ఎస్ చైర్మన్ మునగ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు మహిళా సంఘాలతో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీని ఏర్పాటు చేసి వీరి ద్వారా పాఠశాలల కు తాగునీరు, విద్యుత్ సౌకర్యం ,చిన్న చిన్న పరమత్తులు వంటి పనులను పూర్తిచేస్తూ సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏ పీ ఎస్ చైర్మన్ మునగ సుజాత మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## రిజర్వేషన్ల పై సదస్సు... కరపత్రాల ఆవిష్కరణ..




**ఖమ్మం/ తల్లాడ జూన్ 12 (అక్షరంన్యూస్)**

రిజర్వేషన్ల చరిత్ర , దాని నేపథ్యం , రిజర్వేషన్ల అమలు , జరుగుతున్న తీరు తీరు తెన్నులు , నేడు ఆ రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు , సవాళ్లు అంశంపై ఈనెల 15వ తేదీన ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాలను బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వేదిక చైర్మన్ డాక్టర్ కే వి. కృష్ణారావు , కన్వీనర్ షేక్ .నజీమా లు మాట్లాడుతూ ఎస్సీ , ఎస్టీ , బీసీలు , మైనార్టీ లకు బదులుగా అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లను ప్రసాదిస్తూ అసలు రిజర్వేషన్ ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . సామాజిక సాధికారిత కోణంలో రిజర్వేషన్లు ఆవిర్భవిస్తే ... పాలకులు ఆర్థిక ప్రతిపాదికనా రిజర్వేషన్ల అంశాన్ని చూడటం సమంజసం కాదన్నారు . కులగణన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం బీసీ లకు వారి జనాభా దామాషా అనుసరించి , అందరికీ ఆమోద యోగ్యమైన రీతిలో స్తానిక సంస్థ ల ఎన్నికలలో రిజర్వేషన్లను ప్రకటించి అమలు చేయాలని సూచించారు . ఈనెల 15వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఐఎంఏ హాలులో ఈ రిజర్వేషన్లు అంశంపై నిర్వహించనున్న సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొని రిజర్వేషన్ల గురించి వివరిస్తారని తెలిపారు . మేధావులు , ప్రగతి శీల కాముకులు , ప్రజాస్వామ్యవాదులు , ప్రజాతంత్ర వాదులు , ఆలోచన పరులు , విద్యావేత్తలు , పలు ప్రజా , కుల సంఘాల నాయకులు , కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కన్వీనర్లు జంగిపల్లి రవి , రవీందర్ నాయక్ , వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఝాన్సీ , వేదిక నాయకులు పాషా , శ్రీనివాస్ చారి , జగదీష్ , వీరన్న , శ్రీనివాస్ నాయక్ , రమేష్ , రాంబాబు , సమితి ఉపాధ్యక్షులు నాగమణి , కార్యదర్శి జయ, నాయకులు లలిత , జ్యోతి , చందు , కల్పన తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ ను కలిసిన గోపి గౌడ్..



**ఖమ్మం/తల్లాడ జూన్ 12 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ను గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు రావుల గోపి గౌడ్ కలిశారు. బుధవారం వైరాలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఇటీవల నామినేటెడ్ పదవి పొందిన నూతి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

## విద్య మాత్రమే మిమ్మల్ని ప్రపంచానికి పరిచయం చేస్తుంది

**- బడి బాట కార్యక్రమంలో కందుల సంధ్యారాణి**

జ్యోతి నగర్ జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పాలకుర్తి మండలం బసంత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పలు వీధులు తిరిగారు. అనంతరం పాఠశాలలో జరిగిన సమావేశంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న మధ్యాహ్న భోజనం షెడ్ లు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని, గతంలో పుస్తకాలు లేట్ అయ్యాయి ఈసారి త్వరగా పిల్లలకు అందేలా చూడాలని, బాల బాలికలకు టాయిలెట్స్ ఉండేలా, ఏకరూప దుస్తులు కూడా సమయానికి అందేలా చూడాలి అని కలెక్టర్ కి విన్నవించారు. మండలం లో మొదటి స్థానం వచ్చేలా కృషి చేసిన ప్రిన్సిపల్ గాయత్రి దేవి కి మెమొంటో ఇచ్చి సన్మానం చేశారు. ఈ పాఠశాల 91% ఉత్తీర్ణత సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈసారి 9.8 జీపీఏ సాధించిన విద్యార్దులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సరం 10 జీపీఏ సాధించేలా కష్టపడాలి. ప్రపంచానికి మిమ్మల్ని పరిచయం చేసేది విద్య మాత్రమే. మీరు సాధించే విజయాలు మీకు ఒక్కరికే కాదు తల్లితండ్రులకు, గురువులకు, పాఠశాలకు, గ్రామానికి కూడా మంచి పేరు తీసుకువస్తుంది కాబట్టి బాధ్యతగా చదవాలని విద్యార్దులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశ లత, ఎంపీపీ రమేష్ గౌడ్, ఎంపీడీఓ శశికళ, ఎంఈఓ రాజయ్య, ఎంపీఓ షబ్బీర్ అలీ, ఏపిఎం సదానందం తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**జడ్పీటీసీ గుండం నర్సయ్య**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -12(అక్షరం న్యూస్ )
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందుతుందని జడ్పీటీసీ గుండం నర్సయ్య అన్నారు. పాఠశాల లు పునః ప్రారంభం ఐనా నేపథ్యంలో. ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రభుత్వం అందించిన యూనిఫామ్, నోట్ బుక్స్, టెక్స్ బుక్స్ లను స్థానిక ఎంపీటీసీ సౌక్య లలిత, ప్రధానోపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థుల కు అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో సెమి రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా ముందుకెళుతుందన్నారు.ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి భాగస్వాములు అవ్వాలని కోరారు.పిల్లల పట్ల ఉపాధ్యాయులు పూర్తి శ్రద్ధ పెట్టి,విద్యతో పాటు క్రమశిక్షణ, ఆటపాటలతో అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్ది కుంట లక్ష్మణ్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చేర్మెన్ బత్తుల మంజుల, పద్మ, ఉపాధ్యాయిని శారద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, విజయలక్ష్మి, సౌక్య క్రాంతి కుమార్ ఉపాధ్యాయిని. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**తప్పుడు సమాచారం ఇచ్చిన మున్సిపల్ డిఈ కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జూన్.12 /అక్షరం న్యూస్
త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అధికారులను హెచ్చరించారు. బుధవారం పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు కలెక్టర్ తో తమకు తాగునీరు సరఫరా చాలా కాలం నుంచి అందడం లేదని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మున్సిపల్ డిఈ మురళీకృష్ణ వివరణ కోరగ త్రాగునీరు సరఫరా చేస్తున్నామని వివరణ ఇచ్చారు. కలెక్టర్ దగ్గర్లోని గృహం లోకి ప్రవేశించి అక్కడ కుళాయిని తిప్పి మంచినీరు వస్తున్నదా లేదా అని పరిశీలించి అక్కడ ప్రజలను అడగగా త్రాగునీరు సరఫరా జరగటం లేదని తెలిపారు. త్రాగునీరు రావడంలేదని నిర్ధారించి తప్పుడు సమాచారం అందించిన మున్సిపాలిటీ డిఈ మురళీకృష్ణ కు షోకాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తాగునీటి సరఫరా పై నివేదిక సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

## ఎన్నికల కోడ్ ముగిసింది.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**-ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయండి**
**-నేత కార్మికులు రోడ్డున పడకుండా భరోసా కల్పించాలి**
**-రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి వరి పంటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి**
**-పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపట్టండి**
**-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 12 (అక్షరం న్యూస్):**

లోకసభ ఎన్నికలై ఎన్నికల కోడ్ ముగిసిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ మరియు లోకసభ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిరిసిల్ల మున్సిపల్ 10వ వార్డు బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసినందున రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా సీలింగ్ విధించిందని మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే అభయస్తం పేరిట కొత్త రేషన్ కార్డ్ కోసం దరఖాస్తులు తీసుకున్నారని అట్టి దరఖాస్తు పరిశీలన తొందరగా పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ లు పూర్తిస్థాయిలో కేటాయించలేక ఇంకా మిగిలిన అర్హులకు ఖాళీ స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్ వయస్సు 65 నుండి 57కు తగ్గిస్తామని ఉత్తర్వులు జారీ చేసిందని ఇప్పుడు ఆ ఉత్తర్వులు అమల్లో ఉన్నాయా లేక ఏమైనా కొత్త ఉత్తర్వులు జారీ చేస్తారా అని ప్రశ్నించారు. అసలు పింఛన్ కి అర్హత వయస్సు ఎంతో ఖచ్చితంగా నిర్ధారించి పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు పెన్షన్ అందించాలన్నారు. విద్యార్థులు,నిరుద్యోగుల వల్ల గెలిచామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది డిగ్రీలు, పీజీ చదివి బయటకు వస్తున్నారని విద్యార్థులు జీవితంలో స్థిరపడేంత వరకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి వారందరికీ నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి మండలానికి మీరు హామీ ఇచ్చినట్టు ఇంటర్నేషనల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలకు ముందు ఆగస్టు 15 తారీకు లోపల రుణమాఫీ చేస్తాం అనే హామిని నిలబెట్టుకొని ఎలాంటి నిబంధనలు పెట్టకుండా 2 లక్షల రుణమాఫి చేసి, ప్రతి వరి పంటకు ఒక క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. కాళేశ్వరం మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సకాలంలో రైతులకు సాగునీరు అందించి కరెంటు కోతలు లేకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు.
తెలంగాణ అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా పనిచేస్తూ అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయించాలని అన్నారు.
సిరిసిల్ల నేత కార్మికుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని వారికి నిరంతరం పని కల్పిస్తానని భరోసా ఇచ్చి వారి కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాల్సిన భాద్యత మీపై ఉందని గుర్తు చేశారు. మా సిరిసిల్ల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని పథకాలు కేవలం పేపర్లకే పరిమితం కాకుండా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ప్రతి అర్హునికి సంక్షేమ ఫలాలు అందేల కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**బోనాలు, ఘట విన్యాసం, కళాకారులు, కోలాటాలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం**





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జూన్ 12:**
జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి లు దర్శించుకున్నారు. ఆలయ ఈవో, ఆలయధర్మ కర్త అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచరణలతో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు బోనాలు, ఘట విన్యాసం కళాకారలు, కోలాటాలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... ఎంపీగా గెలుపొందాక మొదటిసారి ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తానని స్పష్టం చేశారు. భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి క్షేత్రాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తామని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా నేను, ఎంపీ గా డాక్టర్ కడియం కావ్య ఎన్నికల్లో గెలుపొందాక మా పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పూర్తి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు ప్రఖ్యాతల తేవాలి చైర్ పర్సన్: కాపు సీతాలక్ష్మి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జూన్.12/ అక్షరం న్యూస్**
బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. 2 ఇన్క్లైన్ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే సరఫరా చేయబడిన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రయివేటు కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, విద్యార్థులు ప్రతి రోజు బడికి రావాలని, చక్కగా చదువుకొని తల్లిదండ్రులకి , గురువు లకు మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు విద్యార్థులకు చాక్లెట్లు పంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివరామకృష్ణ, అంగన్వాడీ టీచర్లు , ఆయాలు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చొరవ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 12/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకగా ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ బడికి వెళ్లాల్సిన బాల్యం బందీగా మారకముందే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామన్నారు. బాలలందరినీ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుదామన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, ఎంఈవో రాంరెడ్డి, స్కూల్ చైర్మెన్ పడమటి శ్రీధర్ రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలలోనే అన్ని రకాల వసతులు

**ఎంపీపీ కల్లూరి హరికృష్ణ...**
**శివ్వంపేటలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత...**



**మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 12( అక్షరం న్యూస్) :**
ప్రభుత్వ పాఠశాలలలోనే అన్ని రకాల వసతులతో పాటు మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు.ఎంఈఓ బుచ్చానాయక్ తో కలిసి బుధవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత నోట్ పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ఇంగ్లిష్ బోధన చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. క్వాలి ఫైడ్ టీచర్లతో విద్యా బోధన చేసే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించి, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను పొందాలని ఆయన సూచించారు. ఎంఈఓ బుచ్చ నాయక్ మాట్లాడుతూ ఈనెల 20 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించే విదంగా కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో భోదించి ఫలితాలు సాధించాలి...

**ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి...**
**విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి...**
**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యా శాఖాధికారి రామారావు...**




**మహబూబాబాద్ /గార్ల /జూన్ 12/అక్షరం న్యూస్...**
ప్రభుత్వ పాఠశాలలో చదివి,తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలతో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మహబూబాబాద్ జిల్లా విద్యా శాఖధికారి రామారావు అభినందించారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని పెద్దకిష్టపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మరియు ఏకరూప దుస్తువులను పంపిణి చేశారు. అనంతరం జిల్లా విద్యాధికారి రామారావు మాట్లాడుతూ, విద్యార్థులను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తారని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎప్పుడు కూడా ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని,జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ ఆదేశించారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలు వ్యాపారం కోసమే పాఠ్యపుస్తకాలు విక్రయిస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో ఎలాంటి మార్పులు ఉండవని, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ఆధారంగానే పోటీ పరీక్షలకు ప్రశ్నపత్రాలు తయారు చేస్తారని అన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు భట్టి పట్టించి చదివిస్తారని అన్నారు. పెద్దకిష్టపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జిరో (0)శాతం ఉత్తీర్ణత సాధించారని, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ఈ సంవత్సరం గట్టిగ ప్రయత్నం చేసి ప్రణాళిక బద్దంగా భోధించి ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలతో నూరు శాతం (100%) ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 26పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషకరం అన్నారు. అనంతరం పెద్దకిష్టపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొదటి తరగతి లో అడ్మిషన్ ఇప్పించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు పంపిణి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ చంద్రమోహన్, ఎం ఎస్ ఓ వీరభద్రం, భాగ్యమ్మ, మాలోత్ శివ, సారంగపాణి, శ్రీను, తావుర్యా, అబ్దుల్లా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వ్యవసాయ విధానాలు

**పెరుగుతున్న దిగుబడులకు అనుగుణంగా మార్పులు**
**అన్నదాతల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు అవసరం**

హైదరాబాద్,జూన్12:తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో నిర్ణయం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్దిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.



## రోడ్డు ప్రమాదం లో యువకుడి మృతి



చొప్పదండి /కరీంనగర్,జూన్ 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని చొప్పదండి నుండి గుమ్లాపూర్ రోడ్డు లో గుమ్లాపూర్ కి సమీపంలో రోడ్డు ప్రమాదం లో బైక్ పై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మరణించాడు.వివరాలలోకి వెళితే చొప్పదండి ఎస్సై పీ. ఉపేంద్రాచారి తెలిపిన వివరాల ప్రకారం మృతిని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం నాందెడ్ జిల్లా ముద్కేడ్ మండలం ముగట్ గ్రామం కి చెందిన సతీష్ మూగతి గాడ్ బోలె అనే 25 సంవత్సరాల యువకుడు జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో చికెన్ సెంటర్ లో పని చేస్తున్నాడని, మంగళవారం సాయంత్రం రామడుగు లో వున్న తన వద్దకు వచ్చాడని, బుధవారం ఉదయం తన సోదరుడు రామడుగు నుంచి బయలుదేరి చొప్పదండి నుండి కాచాపూర్ వెళ్లే క్రమంలో గుమ్లాపూర్ గ్రామం దాటిన తర్వాత చొప్పదండి సమీపంలో సిమెంట్ కాంక్రీట్ మిల్లర్ ట్రాక్టర్ తన సోదరుడిని డీకోన్నదని, తను ప్రమాద స్థలానికి వెళ్లి చూసేసరికి తన తమ్ముడు అప్పటికే మరణించాడని, అలాగే నిర్లక్ష్యం గా ట్రాక్టర్ ని నడిపి తన సోదరుని మరణానికి కారణం అయిన ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని మృతుని సోదరుడు అర్జున్ ముగటి గాడ్ బోలె ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడని ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 12 (అక్షరం న్యూస్):

హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇటీవల మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులో మండల కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, మాచర్ల సదానందం, దస్తరి శ్రావణ్ కుమార్, కాలేరు శ్రావణ్, మాడుగుల సంపత్ కుమార్, మీస మహేష్, బొల్లంపల్లి ప్రకాష్, ఆకుల రమేష్, ఏనుగు కోటి, ఎండి తకిల్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, వల్లెపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బస్టాండ్ లో విద్యుత్ లైట్ చోరీ



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 12(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ లో బుధవారం గుర్తు తెలియని వ్యక్తిలు చోరీకి పాల్పడ్డారు. బస్టాండ్ వెనకాల ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్ ను అపహరించారు. ఇటీవల ఆర్టీసీ అధికారులు బస్టాండ్ చుట్టూ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆటో స్టాండ్ వెనకాల ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్ ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దాని విలువ సుమారు రూ.4 వేలు ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. బస్టాండ్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్ చోరీకి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఐదేళ్ల తర్వాత పునః ప్రారంభం

### గొల్లపల్లిలో తెరుచుకున్న బడి తలుపులు

హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 12(అక్షరం న్యూస్):



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి లో ఐదేళ్ల క్రితం మూసివేసిన బడిని అధికారులు బుధవారం పునః ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామపంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఉండేటట్లు చేస్తానని హామీ ఇచ్చిన మేరకు విద్యాధికారులు పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాఠశాల పునః ప్రారంభంపై సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపిస్తామన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే శాశ్వత ప్రతిపాదికన ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించే అవకాశం ఉంది. కాగా పాఠశాల భవనంలోనే ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయం కొనసాగుతుంది. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నేతల సంపత్, కన్నెబోయిన రాజయ్య, చొప్పరి నవీన్, కన్నబోయిన కొమురయ్య, ఎల్ది ఐలయ్య, పూదరి రాజమల్లు, మేకల ప్రవళిక, హైమావతి రాధ, రేణుక, లక్ష్మి అంగన్వాడీ టీచర్ అరుణ తదితరులు ఉన్నారు.

## గార్ల లో గంజాయి పట్టివేత...



మహబూబాబాద్ /గార్ల /జూన్ 12/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో గంజాయి పట్టివేత తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాలోకి వెళితే గార్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో పెంట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గుర్తు తెలియని ఒక మహిళా అనుమానస్పదంగా తరసపడిందని, ఆమెను విచారిస్తే ఒడిశా రాష్ట్రానికి చెందిన తన పేరు లిల్లీ అని చెప్పగా తన వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా సుమారు 57కేజీల గంజాయి ఉన్నట్లు నిర్ధారించి, అదుపులోకి తీసుకున్నట్లు, ఆ గంజాయి విలువ సుమారుగా 20లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈమెరకు గార్ల పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాలకు లక్ష రూపాయల విరాళం ఇచ్చిన రాఘవులు



ఓదెల/పెద్దపల్లి జూన్ 12(అక్షరం న్యూస్) బుధవారం

ఓదెల మండలం మడక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున భాష్యం రాఘవులు లక్ష రూపాయల విరాళం అందజేశారు. మడక గ్రామానికి చెందిన రాఘవులు సుదీర్ఘ కాలం పాటు ఈ పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన ఇటీవలే పరమపదించిన తమ సతీమణి అహల్య పేరిట ఈ విరాళాన్ని పాఠశాల అభివృద్ధి కొరకు వినియోగించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భాష్యం రాఘవులు మాట్లాడుతూ... తాను పనిచేసిన పాఠశాల సహాయార్థం అందజేసిన ఈ విరాళం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు పాఠశాలలో క్రీడా సామర్థ్యాల పెంపు కొరకు ఉపయోగించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మాట్లాడు తూ.. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని, గ్రామస్తులందరూ సహకరించి పాఠశాల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. దాత శ్రీ భాష్యం రాఘవులును పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల పద్మావతి ఇంద్రారెడ్డి పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ నోముల రమణారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిద్దయ్య, రమాదేవి, సుహాసిని, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాంసానిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే విజ్జన్న..



ఓదెల/ పెద్దపల్లి జూన్ 12(అక్షరం న్యూస్) బుధవారం ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈరవేనా రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కందుల రాజకుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలు మహోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై పెద్దమ్మ తల్లి బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని అదేవిధంగా ఆమె చాలా మహిమగల దేవత అని ఆమె చూపు అందరిపై ఉండి వర్షాలు పుష్కలంగా పడి పంట పిల్లాపాప ఆనందంగా ఉండే విధంగా చూడే చూడాలని ఆ తల్లిని కోరుకున్నట్టు తెలిపారు అదేవిధంగా ఇంతటి కార్యక్రమాన్ని ఇంత నిర్విఘ్నంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా తప్పకుండా పెద్దమ్మతల్లి ఆలయం చుట్టూ గోడ నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు అదేవిధంగా ఆలయం ఆవరణంలో మొరం పోయడం కోసం సదర్ కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడడం జరిగిందని త్వరలోనే అమ్మవారి ఆశీస్సులతో చుట్టూ పడహరి ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు

అదే విధంగా ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయానికి గ్రామంలో ముదిరాజులు ప్రతి ఇంటి నుండి బోనం తీసుకొని ఊరేగింపుగా డప్పు సప్పట్లో శివసత్తుల పూనకాలతో పంబల వారి దమికుల సప్పులతో బయలుదేరి పెద్దమ్మతల్లి కి బోనాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు ఈ నేపథ్యంలో గ్రామంలో పెద్ద పండగ వాతావరణం నెలకొల్పిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. మాజీ సర్పంచ్ పోతుగంటి రాజు అబ్బిడిపల్లె మాజీ సర్పంచ్ ఓజ్జా కోమల శ్రీనివాస్ కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ జడ్పిటిసి గంట రాములు నాయకులు పిట్టల రవికుమార్ ఆకుల మహేందర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇరవై నా రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కందుల రాజ ముదిరాజ్ ఇరవేనా సదయ్య నూనె పైడయ్య నాగరాజు రమేష్ సో పాటు ముదిరాజ్ సంఘం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## ఆరు ఏడవ తరగతి విద్యార్థులకు నిక్కర్లకు బదులుగా ప్యాంట్లు పంపిణీ చేయండి

**ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్,జూన్ 12 (అక్షరం న్యూస్ )ఆరు ఏడవ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నిక్కర్లకు బదులుగా ప్యాంట్లు పంపిణీ చేసి ఉంటే ఉపయోగకరంగా ఉండేదని మండల ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి సూచించారు. చొప్పదండి మండలం రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు స్థానిక ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజే 80% విద్యార్థులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం లాగే రాగంపేట పాఠశాల పదవ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించిందని ఇందుకు గాను విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఆరు ఏడవ తరగతి విద్యార్థులకు నిక్కర్లకు బదులుగా ప్యాంట్లు పంపిణీ చేయాలని వ్యాయామ దుస్తులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగిలి లచ్చయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గసిగంటి అజిత, కర్ర వెంకటరామిరెడ్డి,ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆంధ్రలో ప్రమాణం తెలంగాణలో సంబరం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 12 /అక్షరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మకి భద్రాచలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకొని ర్యాలీగా శ్రీ సీతారామచంద్ర దేవస్థానానికి చేరుకొని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే 11 కొబ్బరికాయలు కొడతామని మొక్కుకున్న తెలుగుదేశం నాయకులు ఆ ముక్కును ఈరోజు ఆలయ ఆవరణలో ముక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొడాలి శ్రీనివాసన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సైకో పాలన పోయి రామన్న రాజ్యం వచ్చిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. తెలుగుదేశ ప్రభుత్వ ఆయాయంలో పోలవరం అదేవిధంగా అమరావతి త్వరితగతిన పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం కంభంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము అబినేని శ్రీనివాస్ అడుసుమిల్లి జగదీష్ తాళ్లూరు చిట్టిబాబు పోటు వెంకటేశ్వర్లు నూతలపాటి దాసయ్య కొడాలి చంటి రాఘవ రేపాక రాంబాబు దుక్కిపాటి ప్రకాష్ రావు కొండవీటి అశోక్ ఫణి ఉదయ్ కుమార్ చల్లగుండ్ల నాగేశ్వరరావు పల్లెంటి దేశప్ప పరిమి సోమశేఖర్ నాగరాజు వెంగమాంబ సుబ్బారావు గున్నం రమేష్ కృష్ణమోహన్ దారపు నేను కృష్ణ కొండవీటి బ్రదర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి



**భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 12 /అక్షరం న్యూస్ : ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారాలు అందిస్తుందని ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భద్రాచల శాసనసభ్యులు వెంకటరావు కోరారు. బుధవారం భద్రాచలం మండలంలో జగదీష్ కాలనీ లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఉచిత పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్స్ మరియు నోటు పుస్తకాలు శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పంపిణీ చేసి బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ విద్యను అన్ని విధాల బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థులను బడికి పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని బాల్య వయసులో పిల్లలను పనిలో పెట్టి వారి జీవితాలతో చెలగాటాలు ఆడొద్దని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను పాఠశాలకు రప్పించేందుకు కృషి చేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు చదివే విద్యార్థులకు పుస్తకాలతో పాటు అనేక రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని విద్యార్థులు తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య మండల నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, మామిడి పుల్లారావు,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర ,గాడి రాజేష్ ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరుబయటే సమస్యలపై స్పందించిన ..పిఓ ప్రతీక్ జైన్




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 12/ అక్షరం న్యూస్ : ఒకవైపు విద్యాసంస్థలు పున ప్రారంభం కావడంతో ఉదయం నుండే ఏజెన్సీ వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలను పరిశీలించి సమస్యలను పరిష్కరించి పర్యటన ముగించుకొని తన కార్యాలయానికి చేరుకుంటున్న సందర్భంలో తన కోసం ఎదురుచూస్తున్న ప్రజలను ఆరుబయటే కలిసి సమస్యలు విని సానుకూలంగా స్పందించిన ఆదర్శ ఐఏఎస్ అధికారిగా భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ నిలిచారు. భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఐటిఐ పరిధిలోని ఆదివాసి గ్రామాల అభివృద్ధితోపాటు ఏజెన్సీలోని విద్యను బలోపేతం చేసేందుకు పిఓ చేసిన కృషి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఉన్నత స్థాయి అధికారిని అన్న గర్వం ఎక్కడ లేకుండా ఆదివాసి ప్రాంతంలో సేవలందిస్తున్నామన్న దృష్టితో ఆదివాసి గిరిజన జీవన విధానాలనే పాటిస్తూ గతంలో సొరకాయ బుర్రలలో మంచినీళ్లను సేవిస్తూ మారిన టెక్నాలజీలో సైతం ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు బేష్ అని నిరూపించిన పిఓ బుధవారం నాడు మరోసారి తన సహజ వ్యవహార శైలితో ఆదర్శంగా నిలిచారు. తనకు సమస్యలను విన్నపించుకుంటానికి వచ్చిన ప్రజలను తన చాంబర్ లోనే సమయం ఉన్నప్పుడే పరిశీలిస్తానని చెప్పి దాటేయకుండా పర్యటనలో తీవ్రంగా అలసిపోయినప్పటికీ చాంబర్ ముందు తన కోసం ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను విని సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులను ఆదేశించారు. ఆదివాసి ప్రాంతంలో పనిచేసే అధికారులు హోదాని అడ్డుపెట్టుకొని అహంకారపురి వైఖరితో పనిచేయకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతిజ్ఞ చేస్తున్న సేవలు నూతన ట్రైనీ ఐఏఎస్ లు ఆదర్శంగా తీసుకోవాలని విద్యావేత్తలు ఆకాంక్షిస్తున్నారు

# న్యాయం జరగడం లేదని పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం....





వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-

వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ మరియు అటెంప్ట్ మర్డర్ కేసులో తమకు అన్యాయం జరుగుతుందంటూ కప్పరావుపేట గ్రామానికి చెందిన బాధితులు పోలీస్ స్టేషన్ ముందు ఆ%శీ%దోళన చేశారు. పోలీస్ స్టేషన్ ముందర పెట్రోల్ పోసుకొని భాదితులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పోలీసులు అడ్డుకున్నారు.కేసుపెట్టి 45రోజులు గడిచిన బాధితులను పట్టుకుంటలేర%శీ%టూ ఆవేదనవ్యక్తం చేశారుభాదితులు.నాలుగు రోజుల్లో నిందితుల్ని ఖచ్చితంగా పట్టుకుంటామంటూ హామీ ఇచ్చిన ధర్మపురి సీఐ రామ్ నరసింహా రెడ్డి, ఎస్సై ఉమాసాగర్.8మంది నిందుతుల్లో 3గ్గురు వ్యక్తులు ఆంటీస్పైర్ బెయిల్ తెచ్చుకోగా, ఒకరు మాత్రమే రిమాండ్ లో ఉండగా,మరో నలుగురు నిందుతులు పరారీ ఉన్నారని,నలుగురిని అరెస్ట్ చేయడం లేదంటూ పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని భాదితులఆత్మహత్యయత్నం.పోలీస్ స్టేషన్ ముందు ఆత్మహత్యయత్నం చేయడంతో హాట్ టాపిక్ గా మారింది...

# భద్రాద్రి రామయ్య కు భారీగా ఆదాయం...

- **రామయ్య హుండీ లెక్కించిన ఆలయ అధికారులు**
- **41 రోజుల హుండీ ఆదాయం 1,68,54,129 రూపాయలు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 12/ అక్షరం న్యూస్ : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి గడిచిన 41 రోజులలో భారీగా ఆదాయం చేకూరింది. బుధవారం 41 రోజుల తర్వాత రామయ్య హుండీని ఆలయ అధికారులు లెక్కించగా 1,68,54,129 రూపాయలు రాగా బంగారం 117 గ్రాములు వెండి 1కేజీ 300 గ్రాములు వచ్చాయని ఆలయ ఈవో ఎల్ రమాదేవి తెలియజేశారు. వీటితోపాటు విదేశీ నగదు యూఎస్ డాలర్లు 557 ఖతర్ రియాల్స్ 5 ఇంగ్లాండు ఫౌండ్స్ 20 ,పిలి ఫైన్స్ పిసో 20 నేపాల్ రుపీస్ 950 యూఏఈ ధీరన్స్ 20 మలేషియా రింగ్స్ 14 ఆస్ట్రేలియా డాలర్లు 60 కెనడా డాలర్లు 20 భక్తులు రామయ్యకు సమర్పించారని ఆలయ ఈవో తెలియజేశారు. ఈ మొత్తాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేశామని అన్నారు. పూర్తిస్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ సీసీ కెమెరాల పరివేక్షణలో ఆలయ ఉండి లెక్కింపు జరిగిందని ఆమె మీడియాకి స్పష్టం చేశారు.

# ఫంక్షన్ లో ఫోన్ లో ఫోటో తీయనందుకు ఫోటో గ్రాఫర్ పై దాడికి నిరసన

- **యాద్రాద్రి భువనగిరి జిల్లా పుట్టపాక గ్రామం లో వివాహం కి వచ్చిన వారు తమ ఫోన్ లో ఫోటో తీయమంటే ఫోటోగ్రాఫర్ ఫోటో తీయనందుకు ఫోటోగ్రాఫర్ పై దాడి**



చొప్పదండి /కరీంనగర్, జూన్ 12 (అక్షరం న్యూస్)

యాద్రాద్రి భువనగిరి జిల్లా పుట్టపాక గ్రామంలో ఒక శుభకార్యంలో శుభకార్యము కి వచ్చిన బంధువులు తమ సెల్ ఫోన్ తో ఫోటో తీయమంటే ఫోటో గ్రాఫర్ తీయనందుకు ఫోటోగ్రాఫర్ పై భౌతిక దాడిని నిరసిస్తూ చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫోటో స్టూడియోలను బంద్ పాటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బోడిగే అజయ్ కుమార్ మాట్లాడుతూ శుభకార్యాల్లో కుటుంబ సభ్యులను, బంధువులను ఫోటోలు తీస్తూ బిజీగా ఉండే ఫోటోగ్రాఫర్ ని వివాహానికి వచ్చిన బంధువులు, స్నేహితులు తమను సెల్ ఫోన్ లో ఫోటో తీయాలని అడిగి తీయకపోవడంతో ఫోటోగ్రాఫర్ ని భౌతికంగా దాడి చేయడం దారుణమని అన్నారు ఫోటోగ్రాఫర్ పై భౌతిక దాడి చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి సామల కిషోర్, ప్రధాన కార్యదర్శి తెలికుంట వేణు ,మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్, తాటి పెల్లి శివ, సభ్యుడు పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ..

**ఆశ్రమ పాఠశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే తెల్లం... ఐటిడిఏ పిఓ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 12/ అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినిల, విద్యాభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు.బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని కునవరం రోడ్డులో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తో కలిసి పాఠశాలలో విద్యార్థినిలకు కల్పించిన వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ముఖ్యంగా గిరిజన విద్యార్థినీలను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు మాత్రమే పనిచేయాలని, బాలికల మానసిక స్థితి గతులను ఎప్పటికప్పుడు పరిశీలించి వారిలో మనోధైర్యాన్ని నింపాలని అన్నారు. తిరిగి పాఠశాలలు ప్రారంభమైనందున ఇన్ని రోజులు ఇంటిపట్టున ఉన్న పిల్లలు పాఠశాల వాతావరణం అలవాటు కావడానికి కొంత సమయం పడుతుందని, అందుకు సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు వారు ఇంటిని మరిచిపోయే విధంగా సలహాలు, సూచనలు ఇచ్చి విద్యపై మక్కువ కలిగేలా చూడాలన్నారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ వేసవి సెలవులలో అన్ని సౌకర్యాలు ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్లను నియమించి వారి ద్వారా ప్రతి పాఠశాల పర్యవేక్షించి, పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు కల్పించామని, పాఠశాలలకు విద్యార్థిని విద్యార్థులకు సరిపడా మంచాలు, డ్యూయల్ డెస్క్ బల్లలు, ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు, తలుపులకు, కిటికీలకు పెయింటింగ్ వేయించామని, ప్రతి రూంకు ఆల్ఫాబెట్ల ప్రకారం నంబర్స్ వేయించామని, పనికిరాని వస్తువులన్నీ డిస్పోజల్ చేసి వాటితో వచ్చిన పైకమును పాఠశాల వినియోగానికి ఉపయోగించేలా ఆదేశాలు జారీ చేశామని, వెంటి లెటర్స్ కు మెస్ వేయించామని, తరగతి గదులు, గోడలు మరియు వాష్ రూమ్ టాయిలెట్లకు, ప్యాచ్ వర్క్ చేయించి యాసిడ్ మరియు ఫినాయిల్ తో శుభ్రం చేయించామని, అలాగే పాఠశాల ఆవరణ డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ఆదేశాలు జారీ చేశామని, పాఠశాల ఆవరణ చుట్టు కాళీ ఉన్న ప్రదేశాలలో పిల్లలకు ఉపయోగపడే మొక్కలను నాటించి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవడానికి సిబ్బందిని నియమించామని, బాలికల పాఠశాలల్లో విద్యార్థినిలు బట్టలు ఉతుక్కోవడానికి బెస్ నిర్మించామని, మంచినీటి ట్యాంకులు, ట్యాపులు ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే బాత్రూములు, టాయిలెట్లు అన్ని శు భ్రం చేయించామని శాసనసభ్యులకు తెలిపారు. అనంతరం తరగతి గదులు, విద్యార్థినిలకు ఏర్పాటుచేసిన మంచాలు, మంచినీటి ట్యాంకులు, ట్యాపులు, పాఠశాల ఆవరణ, డార్మెటరీ, డైనింగ్ హాలు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిగ్రీ, ఇంటర్ కళాశాల వార్డెన్లు పార్వతి, లక్ష్మి ,పాఠశాల హెచ్ఎం సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం..

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి జూన్ 12 అక్షరం క్రైమ్ ప్రతినిధి రానున్న బక్రీద్ పర్వదినాని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రార్థనల ఏర్పాట్లు, నియోజకవర్గ అభివృద్ధికి పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలి అని. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి సమీక్ష సమావేశం నిర్వహించరు, అనంతరం మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వినతిపత్రాన్ని అందించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైనమొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది...

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క**






ఖమ్మం /తల్లాడ జూన్ 12( అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం

ఎన్. ఎస్. కెనాల్ కాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్యధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే, మంచి ఫలితం ఉంటుందని, పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యాచరణ చేశామన్నారు. ఇంగ్లీష్ మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. విద్యా వ్యాప్తి లో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఆయన అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనకాడదని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పన చేస్తుందని అన్నారు. 2 వేల కోట్ల నిధులతో మిగిలిన సగం పాఠశాలలకు వసతుల కల్పన చేసి, కార్పోరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతామని అన్నారు. పేద పిల్లలే అగ్రస్థానంలో వుండేలా, విద్యాశాఖ కు సంబంధించి, ఎక్కడా లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డిఎస్సి ద్వారా సుమారు 10 వేల పోస్టుల భర్తీచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు విధుల నిర్వర్తించాలని అన్నారు. అనేక కష్టాలున్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాల ల్లో ఆధునిక విద్య, ఆధునిక వైద్యం అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పాఠశాలలు పునఃప్రారంభం నాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం చాలా హర్షించదగ్గ పరిణామమని అన్నారు. విద్యార్థుల యూనిఫామ్ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారుచేయించామన్నారు. కటింగ్, కాజా, బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. యూనిఫామ్ మంచి నాణ్యత తో ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రీజినల్ రింగ్ రోడ్డులో పేద రైతులకు న్యాయం కావాలి...

**అధికారులను కోరిన కాంగ్రెస్ నేత ఆంజనేయులు గౌడ్**



మెదక్ బ్యూరో, నర్సాపూర్, జూన్12(అక్షరం న్యూస్):
రీజినల్ రింగ్ రోడ్డులో పేద రైతులకు న్యాయం చెయ్యాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ్వన్నగారి ఆంజనేయులు గౌడ్ అధికారులను కోరారు. బుధవారం నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రిజినల్ రింగ్ రోడ్ భూనిర్వాసితులతో నర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ... ఈ రిజినల్ రింగ్ రోడ్ వల్ల పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రుల సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు ఎవరు ఆధైర్య పడవద్దాని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు తగినంత నష్టపరిహారం చెల్లించేంతవరకు రైతుల పక్షాణ ఉంటానని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం తమ స్వలాభం కొరకు రిజినల్ రింగ్ రోడ్ ను డిజైన్ చేసినారు అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అన్ని ప్రజా పాలనలో భూనిర్వాసితులకు న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, రుస్తుంపేట్ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండలం ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, క్రిష్ణ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో భోదించి ఫలితాలు సాధించాలి...

- **ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి...**
- **విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి...**
- **ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యా శాఖాధికారి రామారావు...**





మహబూబాబాద్ /గార్ల /జూన్ 12/అక్షరం న్యూస్...
ప్రభుత్వ పాఠశాలలో చదివి,తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలతో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మహబూబాబాద్ జిల్లా విద్యా శాఖధికారి రామారావు అభినందించారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని పెద్దకిష్టపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మరియు ఏకరూప దుస్తువులను పంపిణి చేశారు. అనంతరం జిల్లా విద్యాధికారి రామారావు మాట్లాడుతూ, విద్యార్థులను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తారని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎప్పుడు కూడా ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని,జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ ఆదేశించారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలు వ్యాపారం కోసమే పాఠ్యపుస్తకాలు విక్రయిస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో ఎలాంటి మార్పులు ఉండవని, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ఆధారంగానే పోటీ పరీక్షలకు ప్రశ్నపత్రాలు తయారు చేస్తారని అన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు భట్టి పట్టించి చదివిస్తారని అన్నారు. పెద్దకిష్టపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జిరో (0)శాతం ఉత్తీర్ణత సాధించారని, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ఈ సంవత్సరం గట్టిగ ప్రయత్నం చేసి ప్రణాళిక బద్దంగా భోధించి ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలతో నూరు శాతం (100%) ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 26పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషకరం అన్నారు. అనంతరం పెద్దకిష్టపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొదటి తరగతి లో అడ్మిషన్ ఇప్పించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు పంపిణి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ చంద్రమోహన్, ఎం ఎన్ ఓ వీరభద్రం, భాగ్యమ్మ, మాలోత్ శివ, సారంగపాణి, శ్రీను, తావుర్యా, అబ్దుల్లా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాస్వామ్యమే తెలుగుదేశం పునాది !

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్
భారతదేశం పునాదులే ప్రజాస్వామిక వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంత కాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయం తో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది.ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడు కులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచింది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా..ఎందరో వెళ్లినా, అధికారం లో ఉన్నా, అధికారం లో లేకున్నా పార్టీ మాత్రం చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందిం చాల్సిందే. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. తమిళనాట అధికారంలో ఉన్న డిఎంకె కూడా అలాగే నిలిచింది. జయలలిత మరణం తరవాత అన్నాడిఎంకె ఇప్పుడు అంతర్ధానం దశలో ఉంది. కర్నాకటలో జనతాదల్ యూ కూడా అదే దశలో ఉంది. తెలంగాణలో కూడా బిఆర్ఎస్ అదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలకు పట్టం కట్టారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని మొన్నటి ఎన్నికల్లో దూరం పెట్టారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అప్రతిహతంగా అత్యధిక స్థానాలను సాధించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన బిజెపి, ఈసారి తగిన స్థానాలను దక్కించుకోవడంలో కూడా నిరంకుశ విధానాలు అవలంబించడమే అని నిర్మొహ మాటంగా చెప్పుకోవాల్సిందే. ప్రజాస్వామ్య యుతంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా..అదే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపి కూడా అంతర్ధానదశకు చేరుకుంటుందని గుర్తించాలి. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల

కారణంగా మొన్నటి ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు.ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడంలో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది.అందుకే పొత్తు కుదుర్చుకునే అవసరం ఇప్పటివరకు రాకపోయినప్పటికీ, తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయక తప్పలేదు. దీంతో తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామా లు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వస్తున్న నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ ది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ భావజాలంతో 2018లో ఈ పార్టీ ఏర్పాటైంది. 2019 లో హర్యానా శాసన సభ ఎన్నికల్లో 10 స్థానాలను గెలుచుకోగా, ఈ ఏడాది మార్చి వరకు రాష్ట్రాన్ని పాలించిన బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేది. 2019 ఎన్నికల్లోనూ ఇప్పుడు కూడా కనీసం ఒక్క ఎంపి సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. తమిళనాడులో తాను పోటీకి నిలబడిన మొత్తం 32 స్థానాలను కోల్పోయింది. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. అసెంబ్లీలో ఉన్న 39 సీట్లకు ఓ సీటును ఉప ఎన్నికల్లో పోయింది. 38 మందిలో ముగ్గురు పోను 35మంది ఎమ్మెల్యేలు ఉంటారో, జెండా ఎగరేస్తారో తెలియని పరిస్థితి. ఇదంతా పార్టీలో ప్రజలకు భాగస్వామ్యం లేకపోవడం వల్లనే అని గుర్తించాలి. ఇలాంటి పార్టీలు అంతర్ధానం కాక తప్పదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది.

# మోడీ కేబినేట్‌లో వారసులు..ధనవంతులు

## క్రిమినల్ కేసులు ఉన్నవారికి సైతం చోటు



న్యూఢిల్లీ,జూన్ 12అక్షరం న్యూస్
కాంగ్రెస్‌ది వారసత్వ పార్టీ అంలూ విమర్శించిన ప్రధాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గట్టి కౌటర్ ఇచ్చారు. మోడీ మంత్రివర్గం అంతా పరివార్ మండల్ అంటూ విమర్శలు చేశారు. అందులో ఉన్నవారంతా వారసులేనని అన్నారు. ఈ క్రమంలో ఆయన పలువురి పేర్లను కూడా ప్రకటించారు. ఇదిలావుంటే ప్రధాని మోడీ కొత్త మంత్రివర్గంలోని 71 మంది మంత్రుల్లో 70 మంది కోటీశ్వరులే ఉన్నట్లు తేలింది. 71 మంది మంత్రుల సగటు ఆస్తులు రూ.107.94 కోట్లు. ఆరుగురు మంత్రులకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు తమ ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల వాచ్ డాగ్ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) వెల్లడించింది. కొత్త మంత్రివర్గంలో బిజెపి నుండి 61 మంది, ఎన్‌డిఎ మిత్రపక్షాల నుండి 11 మంది ఉన్నారు. 72 మంది మంత్రుల్లో 43 మంది మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఎంపిలుగా ఎన్నికయ్యారు. 39 మంది గతంలో కేంద్ర మంత్రులుగా పనిచేశారు. మోడీ మంత్రివర్గంలో అత్యంత ధనిక మంత్రిగా, టిడిపి నుంచి లోక్‌సభకు ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆయనను గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖకు సహాయ మంత్రిగా నియమించారు. ఆ తరువాత స్థానంలో జ్యోతిరాదిత్య సింధియా ఉన్నారు. ఆయన కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా ఉన్నారు. మూడో స్థానంలో ఉన్న హెచ్‌డి కుమారస్వామి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రిగా నియమితులయ్యారు. అశ్వని వైష్ణవ్ రైల్వే, ఐ అండ్ బి, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రిగా ఉన్నారు. ఐదో స్థానంలో ఉన్న పియుష్ గోయల్ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందు దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ మంత్రుల ఆస్తులను ఎడిఆర్ లెక్కించింది. 71 మంది కేంద్ర మంత్రుల్లో 47 మంది కొత్తవారు కాగా, వారి వయస్సు 51-71 మధ్య ఉంది. 11 మంది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించగా, 57 మంది గ్రాడ్యుయేట్, ఆపైన చదివారు.ƒ÷శింద్ర మంత్రివర్గంలో 28 (39 శాతం) మంది మంత్రులు తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. వారు హత్యాయత్నాలు, కిడ్నాప్, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని తమ అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. వీరిలో 19 మంది మంత్రులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని ఎడిఆర్ విశ్లేషించింది. తమపై హత్యాయత్నం కేసులు ఉన్నట్లు ప్రకటించిన మంత్రుల్లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన శంతను ఠాకూర్, సుకాంత మజుందార్ ఉన్నారు. మొత్తంగా వారసులు, దనవంతులు, క్రిమినల్ బ్యాక్ గ్రౌంట్ ఉన్నవారు కూడా అధికంగానే ఉన్నారు.

## విజ్ఞతతో కూడిన పాలన అవసరం !

తిరుమల,జూన్12(అక్షరం న్యూస్
ధర్మ పక్షపాతులైన పాండవుల శక్తిని గ్రహించక, అహంకరించి దుర్యోధనుడు అనుజులతో సహా పతనమైపోయాడు. అతని అహంకారమే అతడిని అంతమొందించింది. రా.జ్యంమీద ఆశ అతడిని సర్వనాశనం చేసింది. ధర్మస్వరూపుడు శ్రీరాముడి శక్తిని గ్రహించలేని మూర్ఖుడు దశకంఠుడు రావణుడు నిహతుడైపోయాడు. గోపికల మనసులను చదివిన కృష్ణ పరమాత్మ వారికి తోడునీడై ఆదుకున్నాడు. మనిషిని చూడ్డానికి కళ్లు చాలు, కనిపించనిదాన్ని చూడటానికి వివేకం కావాలి. ఇతరులను అర్థం చేసుకోలేనివాడు సమాజంలో జీవించలేడు. మనకు ఆపదలు వచ్చినప్పుడే అసలైన బంధువులు, మిత్రులు, హితైషులు ఎవరో తెలుస్తుంది. విశ్వసనీయుడని సాటి మనిషిని గ్రహించగలిగితే, ఆనందం మనకు నీడలా వెన్నంటే ఉంటుంది. మనతో కలిసి నవ్విన మనిషిని మరచిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలిసి దుఃఖించే మనిషిని మాత్రం మరచిపోకూడదు. రాజకీయాల్లోనూ పాలకులు మన పూర్వీకులను గుర్తెరిగి పాలన సాగించాలి. ప్రజలను విస్మరించిన నాడు దుర్యోధనుడు,దశకంఠుడికి పట్టిన గతే పడుతుంది.

# సామాన్యుడికి దూరంగా ఉల్లి ధరలు

### రిటైల్ మార్కెట్‌లో కిలో 50 రూపాయలు

### ఆందోళనలో సామాన్య ప్రజలు



హైదరాబాద్,జూన్ 12అక్షరం న్యూస్

దేశంలో నిత్యవాసర ధరల పెరుగుదల అనూహ్యంగా ఉంది. ఉప్పులు పప్పుల ధరలు అమాంతంగా పెరిగాయి. ఎన్నికల కాలంలో పట్టించుకునే వారు లేకపోవడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇందులో నిత్యం వాడే ఉల్లికూడా చేరింది. ఎన్నికల ముందు వరకు అదుపులో ఉన్న ఉల్లిగడ్డల ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. వర్షాకాలం ముందే వీటికి డిమాండ్ పెరిగినట్టు పేర్కొంటు న్నారు. రిటైల్ మార్కెట్లో ఇప్పుడు ఉల్లిగడ్డ కిలో 50 రూపాయాలు పలుకుతోంది. మొన్నటి వరకు 25, 30 రూపాయల మధ్య ఉన్న దర అమాంతంగా పెరిగింది. గత రెండు వారాలుగా వీటి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఇటీవల వరకు కేంద్రం తీసుకున్న కొన్ని చర్యల కారణంగా ఉల్లిగడ్డల ధరలు అదుపులో ఉన్నాయి. అయితే వాటిని సడలిస్తుందన్న ఆశతో కొందరు వ్యాపారులు పెద్దయెత్తున స్టాక్‌ను నిలువచేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మహారాష్ట్రలోని నాసిక్ ఉల్లి మార్కెట్‌లో సోమవారం సాధారణ రకం ఉల్లిగడ్డలు కిలో ధర రూ.26 ఉంది. ఇదే ఉల్లిగడ్డల ధర మే 25న రూ.17 ఉంది. అదే నాణ్యమైన ఉల్లి కిలో రూ.30 వరకు అమ్ముతున్నారు. ఇప్పటివరకు ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధిస్తున్న సుంకాలను త్వరలోనే రద్దు చేస్తుందన్న వార్తలతో వ్యాపారులు ఉల్లిని పెద్దయెత్తున నిల్వ ఉంచడంతో డిమాండ్‌కు సప్లయికి మధ్య వ్యత్యాసం పెరిగి ధరలు పెరుగుతున్నాయని కొందరు ఆర్థిక నిపుణులు తెలిపారు. ఉల్లి లేని వంటకం ఉప్పు లేని పప్పుతో సమానం. శాఖాహారమైనా, మాంసాహారమైనా ఉల్లిపాయ లేకుండా వంట పూర్తి కాదు. అలాంటి ఉల్లితో వ్యాపారులు ఏటా చెలగాటమాడుతూనే ఉంటారు. బ్లాక్ మార్కెట్లోకి తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తుంటారు. ప్రస్తుతం మన దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత 15 రోజులుగా ఉల్లి రేట్లు 30శాతం నుంచి 50శాతం వరకు పెరిగాయి. మన మార్కెట్లలోకి క్రమంగా ఉల్లి సరఫరా తగ్గు తోంది. పూర్తిగా వర్షాకాలం రాక ముందే ఉల్లిపాయలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ఉల్లి ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మన దేశంలో ఉల్లికి అతి ప్రధాన మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్‌లోని లాసల్‌గావ్ మండి. ఈ మార్కెట్‌లో ఉల్లి సగటు టోకు ధర గణనీయంగా పెరిగింది. సోమవారం ఇక్కడ హోల్‌సేల్ ధర కిలోకు సగటున 26 రూపాయలు పలికింది. గత నెల 25వ తేదీన ఈ రేటు కిలోకు సగటున 17 రూపాయలు గా మాత్రమే ఉంది. ఇప్పుడు, నాణ్యమైన ఉల్లి ధరలు మహారాష్ట్రలోని చాలా హోల్‌సేల్ మార్కెట్‌లలో కిలోకు 30 రూపాయలు దాటాయి. అయితే ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో ఉల్లి ధరలు 50 రూపాయలుగా ఉంది. గత 15 రోజులుగా ఉల్లి ధరలు పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ – సప్లయ్ మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండడం. ఈ నెల ప్రారంభం నుంచి మార్కెట్లలోకి వస్తున్న ఉల్లి పంట గత సీజన్లలో పండినదేగానీ, కొత్తది కాదు. ఉల్లి రైతులు, వ్యాపారులు పంటను ఇప్పటి వరకు నిల్వ చేసి, ఇప్పుడు మార్కెట్లలోకి తీసుకువస్తున్నారు. 2023–24 రబీ సీజన్‌లో దిగుబడి తగ్గవచ్చని, దీనివల్ల ఉల్లి రేట్లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉల్లి పంటపై ఎగుమతి సుంకాన్ని త్వరలోనే తొలగిస్తుందని రైతులు, వ్యాపారులు ఆశిస్తున్నారు. ఈ అంచనా ఆధారంగా స్టాకిస్టులు ఉల్లిపాయలను భారీగా నిల్వ చేస్తున్నారు. ఎగుమతి సుంకాన్ని తొలగించిన తర్వాత ఉల్లి ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. ప్రస్తుతం, ఉల్లి ఎగుమతిపై 40 శాతం ఎగుమతి సుంకం అమల్లో ఉంది. దీని కారణంగా ఉల్లి ఎగుమతుల్లో వేగం నెమ్మదిగా ఉంది. మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లికి డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉందని వ్యాపారులు అంటున్నారు. కర్నూలులో పంట దగుబడులు తగ్గడం కూడా ఓ కారణంగా

చూడాలి. మొత్తంగా మార్కెట్లో కృత్రిమ కొరతను అడ్డుకుంటే తప్ప ధరలు దిగిరావు.

# రైతులకు అండగా వ్యవసాయ విధానాలు

### పెరుగుతున్న దిగుబడులకు అనుగుణంగా మార్పులు

### అన్నదాతల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు అవసరం

హైదరాబాద్,జూన్12 (అక్షరం న్యూస్

:తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో నిర్ణయం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

# ఒడిషాలో సిఎంగా తొలి గిరిజన నేత

### బిజెపి సిఎంగా మోహన్ చరణ మాఝి ప్రమాణం

### ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు అవకాశం

### హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు

### కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సిఎం నవీన్ పట్నాయక్



భువనేశ్వర్,జూన్12((అక్షరం న్యూస్

ఒడిశాలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ మాఝి ప్రమాణస్వీకారం చేశారు. దీంతో రాష్ట్రంలో భాజపా తరఫున తొలి సీఎంగా రికార్డు సృష్టించారు. ఆయనతోపాటు ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కనక్ వర్ధన్ సింగ్‌దేవ్, తొలిసారి ఎమ్మెల్యే అయిన ప్రవతి పరీదాలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితోపాటు మంత్రులుగా సురేశ్ పుజారి, రబీనారాయణ్ నాయక్, నిత్యానంద గోండ్, కృష్ణ చంద్ర పాత్ర ప్రమాణం చేశారు. గవర్నర్ రఘుబర్‌దాస్ చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,పలువురు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రు లతో పాటు ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు. అంతకుముందు తాజా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌తో మోహన్ చరణ్ భేటీ అయ్యారు. నవీన్ నివాస్‌కు వెళ్లిన ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని నవీన్‌ను స్వయంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నవీన్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 78 స్థానాల్లో విజయం సాధించిన భాజపా.. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే, గిరిజన నేత మోహన్ చరణ్ మాఝి రైతు బిడ్డ. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగానూ పని చేశారు. 1997 నుంచి 2000 వరకు సర్పంచిగా పనిచేసిన మాఝి.. 2000లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. భాజపా గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన ఆయన... కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ

శాసనసభలో భాజపా సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.

## మంత్రిగా జనసేనాని పవన్ కళ్యాణ్

### పవన్ పేరు పిలఅవగానే నినాదాలు

### ప్రమాణం అనంతరం అన్న చిరుకు పాదాభివందనం



విజయవాడ,జూన్12అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను అంటూ ప్రమాణం చేస్తుంటే... సభా ప్రాంగణం ఒక్కసారిగా దద్దరిల్లింది. సభకు వచ్చిన వారంతా చప్పట్లతో స్వాగతం పలికారు. ప్రమాణం చేసిన తర్వాత మంత్రి పవన్ కల్యాణ్ తన అన్న చిరంజీవి కాళ్లకు దణ్ణం పెట్టారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. పవన్ కల్యాణ్ మొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. సభలో అడుగుపెట్టీ పెట్టగానే మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్... ముందు ప్రజారాజ్యం బాధ్యతలు చేపట్టారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవ్వడంతో 2014లో జనసేన పేరుతో పార్టీ పెట్టి ప్రజా సేవ చేస్తున్నారు. 2014 ఎన్డీఏకు మద్దతు

ఇచ్చిన పవన్ 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మరోసారి కూటమితో కలిపి పోటీ చేశారు. పవన్ కల్యాణ్ గతంలో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మాత్రం ఒక్కచోట పిఠాపురం నుంచి పోటీ చేసి భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. పవన్ కల్యాణ్ తర్వాత నారా లోకేష్ ప్రమాణం చేశారు. లోకేష్ ఇప్పటికే ఒకసారి మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. 2014లో నవ్యాంధ్రలో కొలవుదీరిన తొలి ప్రభుత్వంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చూసుకున్నారు . అప్పుడు ఎమ్మెల్సీగా ఉంటూ మంత్రి విధులు నిర్వహించారు. ఈసారి మాత్రం మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణం చేశారు.

## ముగిసిన వేసివి సెలవులు


### మోగిన బడిగంటలు..తెరుచుకున్న స్కూళ్లు

### మౌళిక వసతులకు 1100 కోట్లు కేటాయించామన్న మంత్రి

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు బుధవారం తెరుచుకొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. ఇదిలావుంటే ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ 26వేల ప్రభుత్వ పాఠశాలలకు రూ. 11వందల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత పదేళ్ళలో విద్య నిర్వీర్యం అయ్యిందని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు పంపిణీ చేశామన్నారు. అలియా పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందని 1872లో స్థాపించారని తెలిపారు. విద్యార్థులు ఆసక్తితో చదవడంతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. రాజకీయలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. మెగా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు పొన్నం ప్రభాకర్.

## నేడు ఇటలీ పర్యటనకు ప్రధాని మోడీ..జి7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని



న్యూఢిల్లీ,జూన్12(అక్షరం న్యూస్

:మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించాక మోదీ తొలి విదేశీ పర్యటన ఖరారైంది. జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి.. గురువారం ప్రధాని మోదీ ఇటలీ వెళ్లనున్నారు . జూన్ 13 నుంచి 15వరకు ఇటలీలోని అపులియా ప్రాంతంలోని జి7 సదస్సు జరనుంది. ఈ పర్యటనలో భారత్, ఇటలీ మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కూడా చర్చించనున్నట్లు ఇటలీలోని భారత రాయబారి వాణీ రావు తెలిపారు. జి7 సదస్సుకు ప్రధాని మోదీతో పాటు అమెరికా, ఫ్రాన్స్, జపాన్, కెనడా, బ్రిటన్, జర్మనీ దేశాల నేతలు హాజరుకానున్నారు. జూన్ 13,14 తేదీల్లో గ్రూప్ ఆఫ్ సెవెన్ సమావేశానికి భారత్ ప్రధాని హోదాలో మోదీ హాజరుకానున్నారు. లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన తర్వాత జార్జియా మెలోని మోదీకి అభినందనలు తెలిపారు. ఉ7 సమ్మిట్ 2024 జూన్ 13 నుంచి15 తేదీలలో అపులియాలోని బోర్గో ఎగ్నాజియాలో నిర్వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, ఫ్రాన్స్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్‌కు చెందిన ఫ్యూమియో కిషిసా మరియు జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలుస్తోంది.

## వంతెన పనులు పరిశీలించిన మంత్రి సీతక్క

**●బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయమని ప్రకటన**

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

ఆర్డర్స్ ఇస్తే పాస్ చేసే అధికారులుగా ఉండవద్దని, క్రియేటివిటీతో ఆలోచన చేసి ప్రజలకు మంచి జరిగేలా చూడాలని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామంలో1.80 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులు పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలో రూ. 25 లక్షలతో నిర్మించనున్న ప్రెస్ క్లబ్ భవనానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారుల వినూత్నంగా ఆలోచన చేసి ప్రజలకు మేలు చేయాలని కోరారు. కొందరు కులాలు, మతాలతో రాజకీయం చేస్తూ బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. పేద బడుగు బలహీనర్గాలకు మేలు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్, సింగరేణి ఫండ్స్ తో అభివృద్ధి చేయాలని సూచించారు. సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామన్నారు.

## సర్కార్ బడిలోనే నాణ్యమైన విద్య

**●విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు అందచేత**

**●బడిబాటలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

సర్కార్ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. విద్యార్థులకు నాణ్యతమైన విద్య, ఆహారం అందించాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటేనే... పిల్లలు బాగా చదువుతారని అనుకోవద్దని.. చదువు కోవాలని ఆసక్తి ఉన్న వారు.. ఎక్కడైనా చదువుతారన్నారు. ఖిలా వరంగల్ ఆరేల్లి బుచ్చయ్య స్కూల్లో నిర్వహించిన బడి బాట కార్యక్రమములో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సురేఖ.. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించే బాధ్యత మహిళలదేనన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని... మన కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని చెప్పారు. పాఠశాలల్లో త్వరలో సెమీ రెసిడెన్షల్ విధానానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉందని తెలిపారు.మహిళ సంఘాలకే పాఠశాల బాధ్యతలు అప్పగించామని ఆమె చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేయాలనే ఆశయంతో ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో ఫ్రెండ్లీగా ఉండి కాంపిటీషన్ పరీక్షలు రాయించాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలకు సంబంధించిన పెండిగ్ బిల్లులను ఎప్పటికీకప్పుడు అందజేస్తామని మంత్రి చెప్పారు.

## జీవో 317 పై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం

**●దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు లోకల్ స్టేటస్**

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

జీవో 317 పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం అయ్యింది.ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను సబ్ కమిటీ ప్రకటించింది. వాటిలో ముఖ్యమైనవి. ఈ కమిటీ సమావేశంలో దరఖాస్తులు చేసుకునే ఉద్యోగులకు జూన్ – 14 నుండి జూన్ – 30వ తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో వెబ్ సైటు ద్వారా దరఖాస్తులను లోకల్ స్టేటస్ – ఆప్షన్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల భార్య/భర్త లకు కూడా ఆప్షన్ ఇవ్వడం జరిగింది . మల్టిపుల్ అప్లికేషన్లు కు దరఖాస్తులకు అవకాశం కల్పించడం జరిగింది. ఆ÷–లనైన్లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటివరకు 12 వేల 11 దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తులను రీ – వెరిఫికేషన్ కు అవకాశం కల్పించడం జరిగింది. ఉద్యోగులు ఆ÷–లనైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు స్టేటస్ ను వారి సెల్ ఫోన్ కు మెసేజ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శివశంకర్, రఘునందన్ రావు, జిఏడి అధికారులు పాల్గొన్నారు .

## డబుల్ ఇళ్లను అందచేయండి

**●ఆర్టీవో కార్యాలయం ముందు ఆందోళన**

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

కేసీఆర్ హయాంలో ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లు వెంటనే అందచేయాలంటూ లబ్ధిదారులు ఆందోళన బాటపట్టారు. ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి మంజూరు పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు అలాట్మెంట్లు చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాట్మెంట్ ఇస్తామని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు రమ్మన్న అధికారులు ఎంతసేపటికి రాకపోవడంతో కలత చెందిన లబ్ధిదారులు సూర్యాపేటలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి నిజమైన లబ్దిదారులను గుర్తించి మంజూరు పత్రాలు జారీ చేసింది. లబ్దిదారులకు ఇండ్లు కేటాయించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. ఎన్నికల కోడ్ పేరుతో గత 8 నెలలుగా కేటాయింపులు జరుపలేదు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం కేటాయిస్తామని హామీనిచ్చారు. దీంతో బుధవారం లబ్దిదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు 11 గంటలు అయినా అధికారులు రాకపోవడంతో లబ్దిదారులు ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఇండ్ల కేటాయింపునకు ఆర్డీవో హామీతో లబ్దిదారులు ఒక కమిటీగా ఏర్పడ్డారు. ఈ సారి మోసం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుడి దారుణ హత్య

**●దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

: గాదిగూడ మండలం లోకారి వద్ద దారుణ ఘటన చోటు చేసుకుంది. గుర్తుతెలియని దుండగులు ప్రభుత్వ ఉపాధ్యాయుణ్ని హత్య చేయడంతో స్థానికంగా కలకలం రేగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. జైనథ్ మండలం కెనాల్ మేడిగూడ ప్రభుత్వ పాఠశాలలో గజేందర్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. స్కూళ్లు బుధవారం పునర్ ప్రారంభం కావడంతో స్వగ్రామం నాగలకోయ నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. నార్నూర్ మండలం అర్జుని– లోకారి వద్దకు రాగానే గుర్తుతెలియని దుండగులు అతణ్ని అడ్డగించి దాడి చేశారు. తీవ్రంగా గాయపరిచి బండరాళ్లతో తలపై మోదడంతో గజేందర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆదిలాబాద్ శ్రీనగర్ కాలనీలో గజేందర్ నివాసం ఉంటున్నట్లు సమాచారం. కుటుంబకలహాల నేపథ్యంలో హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

# నేటి సాయంత్రం సీఎం చంద్రబాబు బాధ్యతల స్వీకరణ

**సచివాలయంలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

**కొత్తమంత్రులతో ఉండవల్లి నివాసంలో చర్చలు**

**గత ప్రభుత్వ అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేసే యోచన**



అమరావతి,జూన్12(అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు గురువారం సాయంత్రం 4.41 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో అధికారులు ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం, పింఛను రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం, స్కిల్ సైన్సెస్‌పై నాలుగో సంతకం, అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై ఐదో సంతకం చేయనున్నారు. దీనికి సంబంధించిన దస్త్రాలను అధికారులు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రమాణ స్వీకారం తర్వాత ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ఈ సందర్భంగా మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం తిరుమల వెళ్లారు. శ్రీవారి దర్శనం అనంతరం గురువారం అమరావతి చేరుకుంటారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల వైసీపి పాలనలోజరిగిన అవకతవకలు, విధ్వంసంపై టీడీపీ ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేయనుంది. రాష్ట్రంలో విధ్వంసంపై శాఖల వారీగా విడుదల చేయనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అక్రమాలపై వరసగా శ్వేతపత్రాలు విడుదల చేయనున్నారు. రాష్ట్ర విభజనకు పూర్వం కాంగ్రెస్ హయాంలో జరిగిన విధ్వంసాలపైనా 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇలాగే స్వేతపత్రాలు విడుదల చేసింది. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో చర్చ మొదలైంది. వైసీపీ హయాంలో ఇసుక, మద్యం పాలసీలపై అప్పటి ప్రతిపక్షాలు విపరీతంగా ఆరోపణలు చేశాయి. ఇసుక ఇష్టానుసారం తోడేస్తున్నారని, కల్తీ మద్యాన్ని ప్రభుత్వ దుకాణాల్లో విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. గనుల శాఖలోనూ పలు అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రస్తుతం శ్వేతపత్రాలు విడుదల చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అవకతవకలు బయటపడనున్నాయో వేచి చూడాల్సిందే.

## డ్రగ్స్ అమ్ముతున్న ఐదుగురి అరెస్ట్

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

బహదూర్‌పురలో డ్రగ్స్ అమ్ముతున్న ఐదుగురిని యాంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.4లక్షల విలువైన 34గ్రాముల ఓఆఓం డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. బెంగుళూరులో తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు సయ్యద్ ÷జైల్ గతంలోనూ డ్రగ్స్ కేసుల్లో జైలుకి వెళ్లాడు.

జైలు నుంచి వచ్చిన తర్వాత భార్య మస్రత్ ఉన్నిసా బేగం, స్నేహితులతో కలిసి మళ్లీ డ్రగ్స్ దందా మె?దలుపెట్టాడు. బెంగళూరు నుంచి తక్కువ ధరకు తెచ్చి నగరంలో ఎక్కువ ధరకు అమ్మడమే వృత్తిగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. వీరి వద్ద కొనుగోలు చేసిన 19మంది కస్టమర్లను గుర్తించినట్లు యాంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసులు తెలిపారు. ఇటీవల బెంగళూరు శివారులో రేవ్ పార్టీ కేసు అనంతరం నగర పోలీసులు డ్రగ్స్ ముఠాలపై కొరడా ఝుళిపిస్తున్నారు.

## బాధ్యతను పెంచిన మంత్రి పదవి

**ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**

అమరావతి,జూన్12(అక్షరం న్యూస్

తనకు మంత్రి పదవి రావడంతో తన బాధ్యత మరింత పెంచిందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ఈ సమాజానికి తిరిగి తాము ఏం చేయగలమనే ఆలోచనతోనే ఈ రోజు తమ ప్రస్థానం మొదలవుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వంలో పరిస్థితి ఏవిధంగా ఉంది.. ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది.. ఇతరత్రా వెసులుబాట్లతోపాటు సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయనే అంశాలను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇవన్నీ పరిశీలించిన అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఓ బ్లూ ప్రింట్ ఆఫ్ ప్రొగ్రస్ విడుదల చేస్తామన్నారు. ఏ నమ్మకాన్ని అయితే తమ పార్టీ అధినేత చంద్రబాబుపై ఉంచారో.. అలాగే ఏ నమ్మకాన్ని అయితే టీడీపీ మీద పెట్టారో..ఆ నమ్మకాన్ని వమ్ము కానీయకుండా శ్రమించి పని చేస్తామని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎన్నికల్లో ప్రజల తీర్పు ఇంత పెద్ద ఎత్తున ఇవ్వడంతో.. వారి ఆశలు ఆకాంక్షలు ఏమిటో తమకు అర్థమయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా ఉరవకొండ ప్రజలుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన కేబినెట్‌లోని మంత్రులు ప్రమాణం చేశారు. వారిలో పయ్యావుల కేశవ్ ఉన్నారు. ఇక ఈ రోజు సాయంత్రం మంత్రులంతా .. సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం పయ్యావుల కేశవ్ మీడియాతో పైవిధంగా స్పందించారు.

## పెద్దల సభతో కలుపుకుని వైకాపాకు 15 మంది ఎంపిల బలం

**టిడిపికి 16 మంది సభ్యులే ఉన్నారన్న విజయసాయి**

న్యూఢిల్లీ,జూన్12((అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో ఘోర పరాజయాన్ని వైసీపీ జీర్ణించుకోలేక పోతుంది. ఆ పార్టీ ముఖ్యనేతలు ఓటమి గురించి కాకుండా ఇతర అంశాలపై కామెంట్ చేస్తున్నారు. వైసీపీ ముఖ్యనేత, ఎంపీ విజయసాయి రెడ్డి పార్లమెంట్‌లో తమ పార్టీ బలం గురించి ప్రస్తావించారు. టీడీపీ కన్నా తక్కువేమి కాదని అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో వైసీపీకి 15 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. వాస్తవానికి లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ 4 చోట్ల విజయం సాధించింది. విజయసాయి రెడ్డి మాత్రం రాజ్యసభ సీట్లను కలిపి ప్రకటించారు. లోక్ సభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 16 స్థానాల్లో జయభేరి మోగించిన సంగతి తెలిసిందే. బీజేపీ 3, జనసేన 2 రెండుచోట్ల విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు షాక్ ఇచ్చారు. ఇదివరకు 22 మంది సభ్యులు ఉండగా, ఈ సారి నలుగురు మాత్రమే గెలిచారు. రాజ్యసభ 11 స్థానాలను లోక్ సభలో గల 4 సీట్లను కలిపితే 15 సీట్లు అవుతాయి. తెలుగుదేశం పార్టీకి లోక్ సభలో 16 సీట్లు వచ్చాయి.

## కమిషన్ల పేరుతో కాంగ్రెస్ కాలయాపన

**రైతు రుణమాఫీపై దృష్టి మరల్చే యత్నం**

**మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**




సూర్యాపేట,జూన్12(అక్షరం న్యూస్

విద్యుత్ కొనుగోళ్లు ,కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణ పేరుతో సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయని, రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు ఎందుకు లీకులు ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరంలో నీళ్లు నిలిపి సాగు నీరు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని, కృత్రిమ కొరత సృష్టించి వాటిని బ్లాక్‌లో విక్రయిస్తు న్నారని మండిపడ్డారు. బ్లాక్ దందాలో ఓ మంత్రి పాత్ర ఉందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆధారాలు అందగానే త్వరలో పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తానన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలు దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. తమ చేతగానితనం కప్పిపుచ్చుకునేందుకు కమిషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తారనే దురుద్దేశంతోనే ఇలాంటి పనులకు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్ చేసే ఆరోపణల్లో నిజం లేదనే విషయం తెసుస్తోందని.. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు ఉన్న దుస్థితి మళ్లీ కనిపిస్తోంద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతను బీఆర్ఎస్ పార్టీ ప్రజల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. కమిషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలయింది. ఇచ్చిన హామీల అమలు మరచి గత ప్రభుత్వాల పై నిందలు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమీషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తున్నదని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రోజెక్టుల విచారణపై ఆయన స్పందించారు. విచారణ కమీషన్లు వాటి పని అవి చేసుకుంటాయి. ప్రభుత్వం ఎందుకు లీకులు ఇస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిసాక హామీల అమలు పై ప్రజలు నిలదీస్తారని కమీషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకులిస్తూ డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పసలేని ఆరోపణలన్నీ వరుసగా తెలిపోతున్నాయి. పదేండ్ల క్రితం ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రంలో దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## అధికా మెజార్టీ ఇవ్వడంతో ప్రజల హెచ్చరిక

**●అప్రమత్తంగా ఉండాలన్నదే ప్రజల ఆకాంక్ష**

**●అందుకు అనుగుణంగా పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారు**

**●బిజెపి పదాధికారుల సమావేశంలో పురంధేశ్వరి**




విజయవాడ,జూన్12అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి అనూహ్యమైన విజయాన్ని సాధించిందని, ఇది చిన్న విజయం కాదు.. అద్భుతమైన విజయమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఈ విజయంలో మనకు ఒక హెచ్చరిక, గమనిక ఉంది. గడచిన ఐదేళ్లలో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆమె అన్నారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆమె ఈ మేరకు మాట్లాడారు.ధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేయకపోతే ప్రజలు గుణపాఠం చెప్పగలమని ఈ ఫలితాల ద్వారా నిరూపించారని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించిందని, 164 సీట్లతో ఇంత పెద్ద మెజారిటీ కూటమికి వస్తుందని ఎవరూ ఊహించలేదని, ఇదొక నిశ్శబ్ద విప్లవమని పురందేశ్వరి అన్నారు. తెలుగు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, కూటమికి అధికారం ఇచ్చిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు అని ఆమె అన్నారు. టిక్కెట్లు రాకపోయినా హైకమాండ్ నిర్ణయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయడం శుభపరిమాణమని అన్నారు. ఢిల్లీలో అగ్రనేతలు కూటమి విజయాన్ని అద్భుతంగా పొగుడుతున్నారని, బీజేపీ తరపున సమన్వయ కమిటీలు వేశామని ఆమె అన్నారు. సమన్వయంగా ఉంటూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాద్యత ఉందని, రాష్టాన్ని తిరిగి అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో అమరావతి, పోలవరం నిర్మాణం మన ప్రాధాన్యత. అమరావతిలో ఐదేళ్ల తర్వాత విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయి. అమరావతి, పోలవరం నిర్మాణంపై సమన్వయంతో ముందుకు వెళతాం. వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేదు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. ప్రతిపక్షం లేదు... ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపైనే ఉంది. రాష్ట్రంలో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర అభివృద్ధి గాడిలో పెడుతూ నిజమైన సంక్షేమాన్ని ప్రజలకు అందించాలి. మనం అధికారంలో ఉంటూ పార్టీని మరింత అభివృద్ధి చేసుకోవాలని పురందేశ్వరి అన్నారు. పురందేశ్వరి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. పదాధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ సహ–సంఘటన ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ హాజరయ్యారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, రామకృష్ణా రెడ్డి, ఈశ్వరరావు, విష్ణు కుమార్ రాజు, పార్థసారధి ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీజేపీ తరపున గెలిచిన ఎంపీలను, ఎమ్మెల్యేలను బీజేపీ ఏపీ పదాధికారులు, జిల్లాల ఇన్‌చార్జిలు సత్కరించారు.

# కల్కి కల నెరవేరడానికి చాలా సమయమే పట్టింది







## ట్రైలర్‌కు ఆదరణతో డైరెక్టర్ ఆశ్విన్ ఆనందం

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

కల నెరవేరడానికి చాలా సమయం పట్టిందన్నారు దర్శకుడు నాగ్ అశ్విన్ .ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ విశేషమైన ప్రేక్షకాదరణ దక్కించుకొని లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో ఉంది. దీనిపై దర్శకుడు మాట్లాడుతూ.. ఎమోషనల్‌గా ఉందన్నారు. 'ఈ ట్రైలర్ రిలీజ్ అయిన సందర్భంగా నా మనసు భావోద్వేగానికి గురవుతుంది. పురాణాలు, సైన్స్ రెండింటిపై నాకు ఆసక్తి ఎక్కువ. ఈ రెండింటిని కలిపి సినిమా తీయాలని ఎన్నో ఏళ్ల క్రితం అనుకున్నాను. మా ఆర్టిస్టులందరి సాయంతో మైథాలజీకి సైన్స్‌ను జోడించి 'కల్కి 2898 ఏడీ' తెరకెక్కించాను. టీమ్ అద్భుతమైన ప్రతిభ, అంకిత భావం వల్లే ఇది సాధ్యమైంది. నా కలని సాకారం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. చిత్రబృందమంతా ఎంతో కష్టపడి పని చేసింది. తెలుగు ప్రేక్షకులతో పాటు. దేశంలోని వారంతా దీన్ని చూసి గర్వపడతారు' అని నాగ్ అశ్విన్ తెలిపారు. తాజాగా విడుదలైన 'కల్కి' ట్రైలర్ రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. హిందీ భాషలో 24 గంటల్లోనే 14 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. త్వరలోనే ట్రైలర్2ను విడుదల చేయనున్నారని జోరుగా ప్రచారమవుతోంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో రెండు ట్రైలర్లు కట్ చేశారని.. త్వరలోనే రెండో దాన్ని రిలీజ్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. అలాగే మరో వారంలో ఫస్ట్ సింగిల్ కూడా రానున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మోసగాళ్లకు మోసగాడు..వందసార్లు చూశా

### నటుడు మహేశ్ బాబు సరదా సంభాషణ

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

తేజ దర్శకత్వంలో నేను నటించిన 'నిజం' నాకెంతో నచ్చిన సినిమా. అలాంటి గొప్ప చిత్రాన్ని నాకు అందించినందుకు దర్శకుడు తేజకు థ్యాంక్స్ చెప్పాలి. 'నిజం' చేసినందుకు ఇప్పటికీ గర్వపడుతుంటాను' అని మహేష్ బాబు అన్నారు. సుధీర్‌బాబు హీరోగా జ్ఞానసాగర్ ద్వారక తెరకెక్కించిన చిత్రం 'హరోం హర' జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అడివి శేష్, విశ్వక్‌సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో మహేశ్ బాబుతో మాట్లాడిన ఫోన్ రికార్డును సుధీర్‌బాబు ప్లే చేశారు. అందులో సుధీర్ అడిగిన పలు ప్రశ్నలకు మహేశ్ సమాధానమిచ్చారు.

నాన్న నటించిన 'మోసగాళ్లకు మోసగాడు'. ఆ సినిమాను వందసార్లు చూసుంటాను. నాకు చాలా ఇష్టమైన చిత్రం అది అని మహేశ్ బాబు అన్నారు. 'హరోంహర' ట్రైలర్‌లో నువ్వు చాలా కొత్తగా ఉన్నావ్. ఇలాంటి కథ ఇప్పటివరకు రాలేదనిపించింది అని మహేశ్ సరదాగా చెప్పుకొచ్చారు.ఇక సుదీర్‌బాబు మాట్లాడుతూ 'అడివి శేష్ నాకు స్ఫూర్తి. తన తలరాతను తానే రాసుకున్నాడు. సినిమా కథల విషయంలో చాలా మంది అభిప్రాయాలు తీసుకుని మార్పులు చేసుకుంటారు. ఈ రోజుల్లో ఒక హీరోకు మరో హీరో సపోర్ట్ చేసుకోవాలి. ఏ సినిమా ప్రీరిలీజ్ అయినా విశ్వక్‌సేన్ హాజరవుతారు. అది తనలో ఉన్న గొప్ప లక్షణం. 'హరోంహర'లో నేను సుబ్రహ్మణ్యం పాత్రలో కనిపిస్తాను. ఇది మంచి విజయం సాధిస్తుంది. దీని కోసం చాలా మంది కష్టపడ్డారు. ఇప్పటి వరకు తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి కథతో ఏ సినిమా రాలేదు. నన్ను ఇలాంటి పాత్రలో చూడాలని మా మావయ్య కృష్ణ గారు కోరుకున్నారు. ఆయన ఉంటే ఆనందించేవారు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడలేదు. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ సుబ్రహ్మణ్యంలా ఫీలవుతారు. ముఖ్యంగా హీరో మహేశ్ బాబుకు థ్యాంక్స్ చెప్పాలి. ట్రైలర్ చూశాక చాలా సపోర్ట్ చేశారు. ఆయనతో సినిమా తీయాలంటే రెండేళ్లు పడుతుంది. ఈ గ్యాప్‌లో నేను




మీ ముందుకు వచ్చి అలరిస్తాను. ఆయన ఇచ్చినంత కిక్ ఇవ్వకపోవచ్చు గానీ.. కచ్చితంగా మీ అందరికీ వినోదాన్ని పంచుతాను' అని అన్నారు.

## అహనా పెళ్లంట...పిసినారి లక్ష్మీపతి

### రావుగోపాలరావును కాదని కోటకు ఛాన్స్



హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్


పాత్ర ఏదైనా అందులో ఇమిడిపోగల అతికొద్ది మంది నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా, హాస్యనటుడిగా ఆయన విభిన్న పాత్రలు పోషించారు. ఆయన నటించిన సినిమాల్లోని కొన్ని పాత్రలను చూస్తే, కోట శ్రీనివాసరావు తప్ప మరొకరు ఆ పాత్రలను చేయలేరేమో అనిపిస్తుంది. అలాంటి వాటిల్లో 'అహ నా పెళ్ళంట'లోని పిసినారి లక్ష్మీపతి పాత్ర ఒకటి. జంధ్యాల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పిసినారి పాత్రలో కోట శ్రీనివాసరావు అద్భుతంగా నటించారు. ఇక అరగుండు పాత్ర బ్రహ్మానందంతో కలిసి కోట పండించిన కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. తొలుత లక్ష్మీపతి పాత్ర కోసం రావుగోపాలరావును అనుకున్నారట.జంధ్యాల.. కోట శ్రీనివాసరావుతో ఆ పాత్రను చేయించాలని అనుకున్నారు. నిర్మాత డి.రామానాయుడు తొలుత అందుకు ఒప్పుకోలేదు. కానీ, పట్టుబట్టి ఒప్పించారు.'ఒకరోజు నేను చెన్నై వెళ్లడానికి ఎయిర్‌పోర్ట్‌కు వచ్చా. అయితే అంతకుముందే రామానాయుడుగారు అక్కడి వచ్చి కూర్చున్నారు. అప్పట్లో నాలాంటి నటుడు ఆయనకు ఎదురుగా కూర్చొని మాట్లాడటం చాలా గొప్ప విషయం. నేను వెళితే.. 'ఇక్కడకు రావయ్యా! నీతో ఒక విషయం చెప్పాలి' అన్నారు. ఏంటి సర్? అని అడిగా, 'జంధ్యాలతో ఒక సినిమా ప్లాన్ చేశాను. ఇవాళే ఫైనలైజ్ అయింది. ఈ సినిమాలో ఒక క్యారెక్టర్ ఉంది. అది పండితే సినిమా చాలా బాగా ఆడుతుంది. లేకపోతే యావరేజ్‌గా ఆడుతుంది. ఆ పాత్ర గురించి నాకూ జంధ్యాలకు 20రోజులుగా చర్చ జరుగుతోంది. నేను రావుగోపాలరావుతో వేయిద్దా మనుకున్నా. కానీ, కోట శ్రీనివాసరావుతోనే ఆ పాత్ర వేయిస్తానని జంధ్యాల పట్టుబట్టారు. నేను సరే అన్నా. 20రోజుల పాటు నీ డేట్స్ కావాలి' అని అడిగారు. తప్పకుండా సర్ అన్నా. ఆ తర్వాత ఈ సినిమా విడుదలై ఘన విజయం సాధించింది. నా పాత్రకు మంచి పేరు వచ్చిందని ఆనాటి విశేషాలను కోట శ్రీనివాసరావు పంచుకున్నారు.

## సన్నాఫ్ సునామీ ప్రారంభం

హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

దిలీప్ కుమార్ రాథోడ్, అరవిందా అగర్వాల్, షణ్ణు హీరోహీరోయిన్లుగా చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'సన్నాఫ్ సునామీ' చిత్రం తాజాగా హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'శతృవుల గుండెల్లో దడ' అనేది ఈ చిత్రానికి ట్యాగ్ లైన్. ఈ సినిమాతో పాటు 'బాలతేజం' అనే సినిమా కూడా ప్రారంభమవడం విశేషం. ఈ రెండు చిత్రాలను కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. నటీనటులపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ క్లాప్ కొట్టారు. ఆసక్తికరమైన కథ, కథనాలతో తెలుగు తెరపైకి ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'సన్నాఫ్ సునామీ' రాబోతుందని మేకర్స్ ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. 'సన్నాఫ్ సునామీ' నటీనటులు బాగా నటించే వారే. ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సినిమా యూనిట్‌కు మంచి పేరు వస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా దర్శక నిర్మాతలకు మా తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ద్వారా పూర్తి సహకారం అందిస్తాము. సినిమా రిలీజ్‌కు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.

## మళయాలంలోనూ అడుగు పెడుతున్న సమంత



హైదరాబాద్,జూన్12అక్షరం న్యూస్

సమంత క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ కోట్లాదిమంది ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌తో ఇంప్రెస్ చేసే సమంత ఇప్పటివరకు మాలీవుడ్‌లో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఇప్పుడిక మలయాళ చిత్రపరిశ్రమలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ భామ మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి సినిమాతో ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం హోం బ్యానర్ మమ్ముట్టి కంపెనీ తెరకెక్కించనుంది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో మమ్ముట్టి హీరోగా నటించనున్న చిత్రంతో సామ్ మాలీవుడ్ డెబ్యూ ఫైనల్ అయినట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. సామ్, మమ్ముట్టి ఇప్పటికే ఎఅబ ఈతినిఇనీసూ యాడ్‌లో కనిపించారని తెలిసిందే. గతేడాది గుణశేఖర్ దర్శకత్వంలో నటించిన ఫీ మేల్ ఓరియెంటెడ్ మూవీ శాకుంతలం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. ఇక శివనిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ఖుషి మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది సమంత.

# ప్రతి రోజూ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- పాఠశాల గేట్ ఏర్పాటుకు 50 వేల రూపాయల చెక్కు అందజేత**
**- పాఠశాలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలి**
**- విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత అంశంలో రాజీపడవద్దు**
**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాఘవాపూర్ వేసవి సెలవుల అనంతరం పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -12 అక్షరం న్యూస్ :** ప్రతిరోజూ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యా యులకు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో న్యూట్రి గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. పాఠశాల కిచెన్ షెడ్ ను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పాఠశాలకు వచ్చే బియ్యం నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని, నాణ్యమైన బియ్యం రాని పక్షంలో వెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్లలో టైల్స్ వేయాలని, వాటిని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రి పూట పాఠశాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని, దీనికి గ్రామ పెద్దల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లిఅనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటించారు.లి సమ్మర్ హాలిడేస్ ఎలా గడిపారంటూ విద్యార్థులను ప్రశ్నించారు. మన జీవిత స్థాయిని, జీవన విధానాన్ని విద్య మాత్రమే మార్చగలుగు తుందని, మన పూర్వపు తరాల వారికి రాని అవకాశం మనందరికీ వచ్చిందని, మనకు అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ రోజూ చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరుకావాలని, చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినవద్దని, ప్లాస్టిక్ వస్తువులలో ఇచ్చే ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, జీవితంలో మొట్ట మొదటి పబ్లిక్ పరీక్షలు పదవ తరగతిలో ఎదుర్కొంటామని, మంచి మార్కులతో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని, టీచర్లు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని, మన స్నేహితులు పాఠశాలకు రెగ్యులర్ గా రాని పక్షంలో వారి వెంటపడి రెగ్యులర్ గా వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇకనుంచి ప్రతి రోజు స్పోర్ట్స్, లైబ్రరీ పీరియడ్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలు ఆడటానికి కేటాయించాలని, లైబ్రరీ పీరియడ్ సమయంలో మంచి పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేటు లేదని, పాఠశాల ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయని, గేటు ఏర్పాటు చేయాలని విద్యార్థి కోరగా, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గేటు ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకొని దానికి అవసరమైన 50 వేల రూపాయల చెక్కును కలెక్టర్ ప్రధానోపాధ్యాయులకు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వి.హనుమంతు, పి.ఈ.టి సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ జె.శ్రీవాణి, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, ఎంపిఓ సుదర్శన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం





**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్రా**

**జన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 12 (అక్షరం న్యూస్):** కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రో జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో చిటుమల్ల సౌజన్య సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ లను ప్రారంభించారు.. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని విద్యలో అందరూ రాణించాలని ఏ ఒక్కరు కూడా విద్యకు దూరం కావద్దని ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తుందన్నారు..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవీంద్ర భారతిలో గత సంవత్సరం 10వ తరగతిలో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం చేయడం ద్వారా రాబోవు రోజుల్లో వారిలో ఒక ఉత్సాహంనింపే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో రాగానే వివిధ శాఖల అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారు చెప్పింది విని ఆ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారని, అందులో భాగంగా పాఠశాల విద్య సంవత్సరం ప్రారంభం కాగానే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలఎత్తకుండా ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసేలా ప్రోత్సాహం ఇచ్చారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి శ్రీకారం చుట్టారని,విద్యను వైద్యాన్ని ప్రజలందరికీ అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఇవ్వడానికి క్వాలిఫైడ్ టీచర్లచే విద్య బోధన చేయడం జరుగుతుందన్నారు.. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఆంగ్ల మధ్యమంలో కూడా విద్య బోధన చేయడం జరుగుతుందన్నారు. గతంలో చాలామంది విద్యార్థులు పదవ తరగతి ,ఇంటర్ తర్వాత పై చదువులు చదువుకోలేక బొంబాయి దుబాయ్ వంటి ప్రాంతాలకు వెళ్లేవారని కానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తల్లిదండ్రులు గతంలో తమ చదువుకోలేదని తమ పిల్లల చదువుల కోసం కష్టపడి పని చేస్తే చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వామ చేయొద్దు అన్నారు.

కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. రాష్ట్ర చరిత్రలోనే పాఠశాల ప్రారంభ మొదటి రోజు విద్యార్థులకు యూనిఫామ్స్ పుస్తకాల పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు పాఠశాల జీవితం మళ్ళీ రాదని కష్టపడి చదువుతూ జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించిన విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సన్మానం చూపిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహకం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

# ఎన్టిపిసి ఆరవ యూనిట్లో ప్రమాదం

**- ఎత్తు పై నుంచి పడి కాంట్రాక్ట్ కార్మికుని మృతి**





**జ్యోతి నగర్ జూన్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎన్టిపిసి 500 మెగావాట్ల ఆరవ యూనిట్ లో బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఒరియా కు చెందిన అర్జున్ మరాండి (37) అనే కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఎన్ టి పి సి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ పోస్టుమార్టం అడ్డుకున్నారు , ఎన్టిపిసి ఆరవ విద్యుత్ యూనిట్ వద్ద ప్రభాస్ ఇంజనీరింగ్ కంపెనీ చేపట్టిన ఈఎస్ పి బంకర్ నిర్మాణం పనులు నిర్వహిస్తుండగా సోమవారం ఉదయం 6:30 గంటలకు బంకర్ పై సుమారు 20 మీటర్ల ఎత్తు నుండి ప్రమాదవశాస్తూ కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, సంబంధిత కంపెనీ యజమాన్యం ఎన్ టి పి సి నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు సరియైన సేఫ్టీ లేకపోవడం వల్ల పై నుండి కింద పడి మృతి చెందాడని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తూ మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, ఉదయం నుండి సాయంత్రం వరకు కార్మిక సంఘాల నాయకులు ఎన్టీపీసీ పోలీసులు యాజమాన్యం తో చర్చలు జరిపిన అనంతరం కార్మికునికి వర్క్ మెన్ కాంపొన్జేషన్ తో పాటు ఎన్టిపిసి నుండి లభించే పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్, కాంట్రాక్టర్ నుండి వర్క్ మెన్ కాంపొన్జేషన్ 6 లక్షల రూపాయలు దహన సంస్కారానికి లక్ష రూపాయలు చెల్లించడం తోపాటు మృతదేహాన్ని ఇక్కడ నుండి ఒరిస్సా అతని సొంత ఊరుకి తీసుకువెళ్లి వరకు కాంట్రాక్టర్ ఖర్చులు ఇవ్వడం కోసం ఒప్పందం కుదిరిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు, చర్చల్లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు చిలుక శంకర్, నామ్ సాని శంకర్, భూమల చందర్ ఇజ్జగిరి భూమయ్య, ఆలెటీ శ్రీనివాస్ ఆర్ లక్ష్మణ్, రాజ మల్లయ్య సత్యంతో పాటు పలువురు పాల్గొన్నారు, కాగా సంఘటన స్థలం వద్ద రామగుండం సిఐ అజయ్ బాబు ఎస్సై ఉదయ్ కిరణ్ లు కార్మిక సంఘాల నాయకులు ఎలాంటి ఆందోళన చేయకుండా చర్చల ద్వారా పరిష్కరించండి కృషి చేశారు .

# సీతారామ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**- కందునూరి శ్రీనివాస్ సీపీఎం గార్ల మండల కార్యదర్శి...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 12/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని బుద్దారం రెవెన్యూ లో చేపడుతున్న సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణం క్రింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిర్వాసిత రైతులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వాల అలసత్వాన్ని ఆయన ఖండించారు. గార్ల మండల కేంద్రంలోని స్దానిక ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులను, సిబ్బందిని నియమించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టాలని, త్వరీతగతిన వైద్యులను నియమించి సకాలంలో ప్రజలకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆక్రమణకు గురైన శిఖం భూములను కాపాడాలని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పై సమస్యల సాధనకై డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిపిఎం అధ్వర్యంలో మండల కేంద్రానికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ నిమిత్తం గార్ల కు వచ్చిన స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కు అందించారు. ఈకార్యక్రమం లో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు భాగం లోకేశ్వరావు, భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.


# పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ





**ఖమ్మం/ వైరా జూన్ 12 (అక్షరంన్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ నందు పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక తరగతి రూము, ఆటలాడుకునేందుకు విశాలమైన క్రీడా ప్రాంగణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని కావున విద్యార్థులు అందరూ తమ పాఠశాలలో చేరాలని కోరారు. తర్వాత ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ ఉచిత పార్టీ పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజన పథకము పాఠశాలలో ఉన్నాయని అందరు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. తరువాత ఎస్సై మాట్లాడుతూవిద్యార్థులు అందరూ చదువుపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, రాధ, శ్రీధర్, చంద్ర ప్రకాష్, విజయలక్ష్మి, కస్తూరి, రాంబాబు, శంకర్రావు, సులోచన, భీమ్ సింగ్,బివి, నరసింహారావు ,డ్వాక్రా గ్రూపు వారు, ఐకేపీ గ్రూప్ విద్యార్థులు ,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులదోపిడీని అరికట్టాలి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ జూన్ 12 అక్షరం న్యూస్:** నర్సంపేట ఆర్డిఓ కి ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు జిల్లా కార్యదర్శి. జన్ను రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి. మార్త నాగరాజు , యువజన సంఘం డివిజన్ నాయకులు.కొత్తకొండ రాజమౌళి, మాట్లాడుతూ ఫీజులు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు . అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్ , పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని , అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు . ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు . సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని , ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు . ప్రైవేటు స్కూలు బస్సులపై నిఘు ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు . డ్రైవర్లకు ఫిట్నెస్ సరిగా ఉండేలా చూడాలన్నారు . అలాగే విద్యా హక్కు చట్టం పకడిబందిగా అమలు చేయాలని అన్నారు లేనియెడల విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొత్తకొండ అంజిత్. వంశీ. రాకేష్. పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం ప్రజా ఉద్యమాలే..

**- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పోరాటాలకు సిద్ధం కావాలి...**
**- ప్రతి పార్టీ సభ్యుడు ఒక సైనికుడిలా పనిచేయాలి..**
**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం/వైరా జూన్ 12 (అక్షరంన్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పని చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం పార్టీ వైరా పట్టణ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మదు విద్యాలయంలో రెండవ రోజు జరిగినవి. ఈ రాజకీయ తరగతులకు పార్టీ వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. బుధవారం పార్టీ నిర్మాణం క్లాసును పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు బోధిస్తూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయాలని అన్నారు. అధికారమే లక్ష్యంగా ప్రజలను అనేక భ్రమలు కల్పించి, ప్రలోభాలకు లోనుచేసి ప్రజలను మోసం చేయాలనీ చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రతి సభ్యుడు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి పని చేయాలని కోరారు. నూతన ఆర్థిక విధానాలు క్లాస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్ బోధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరావు, పట్టణ నాయకులు బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, రాచబంటి బత్తీరన్న, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, షేక్ జమాల్ సాహెబ్, కురుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609